జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 355 విశాఖపట్నం మంగళవారం 22 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00

# జిపిఎస్ కోసం ఆర్డినెన్స్..

- దసరా కానుకగా ఒక పెండింగ్ డిఎ
- వైద్యశాఖలో మహిళా ఉద్యోగులకు 5రోజులు అడిషనల్ క్యాజువల్ లీవ్‌లు
- ఎపి ఎన్‌జిఓ 21వ మహాసభలో సిఎం వైఎస్ జగన్




అమరావతి : ఉద్యోగుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతున్నప్పటికీ జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరేమీ మారలేదు. తాజాగా జిపిఎస్ అమలు కోసం ఆర్డినెన్స్‌ను జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఎపి నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 21వ రాష్ట్ర మహాసభ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సభలో సిఎం మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లోనే జిపిఎస్ ఆర్డినెన్స్ జారీ అవుతుందన్నారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డిఎ ఇవ్వనున్నట్లు చెప్పారు. రెండు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో జులై 2022వ సంవత్సరానికి సంబంధించిన డిఎను విడుదల చేస్తామని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు, మిగిలిన శాఖల్లో అమలవుతున్న విధంగా ఐదు రోజులు అదనపు క్యాజువల్ లీవ్‌లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 'ఏవైనా కారణాలతో ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో మీరు అనుకున్నంత స్థాయిలో చేయలేకపోయి ఉండొచ్చేమో కానీ నా మనసులో మీమీద ప్రేమ మాత్రం కొంత ఎక్కువగా ఉంది. దీనిని మరచిపోవద్దు' అని ఆయన అన్నారు. పెన్షన్ విషయాన్ని ప్రస్తావించిన ఆయన సిపిఎస్ సమస్యను పరిష్కరించేందుకు ఎంతో మనసు పెట్టి నిజాయితీగా కృషి చేసినట్లు చెప్పారు. ఏడాదిన్నర సమయం అనేక అధ్యయనాలు చేసిన తర్వాత, శాశ్వత పరిష్కారం చూపాలని ఫ్రెండ్లీ గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌ను తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వం మీద అధిక బరువు పడకుండా, భవిష్యత్తులో ప్రభుత్వాలు చేతులెత్తే పరిస్థితులు రాకుండా ఉండేలా రూపొందించినట్లు చెప్పారు. మాట తప్పే ఉద్దేశ్యముంటే అమలు చేయడం సాధ్యం కాదని చెప్పి తప్పించుకునే వాళ్లమన్నారు. రాబోయే రోజుల్లో దేశం మొత్తం మీద ఇదే విధానం అమలు చేస్తారన్నారు.

(మిగతా 2లో..)

# రాజ్యాంగ సంక్షోభం... ముంగిట మణిపూర్

## కేబినెట్ సిఫార్సును పట్టించుకోని గవర్నర్
## జరగని అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
## సుప్రీంకు గీతా మిట్టల్ కమిటీ సిఫార్సులు



న్యూఢిల్లీ : మణిపూర్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులపై చర్చించేందుకు సోమవారం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమవ్వాలని మంత్రివర్గం సిఫార్సు చేసినా ఆ రాష్ట్ర గవర్నర్ అనసూయ ఉయికే అనుమతించలేదు. దీంతో అసెంబ్లీ సమావేశం జరగలేదు. గవర్నర్ అనుమతినివ్వక పోవడంతో రాజ్‌భవన్ నోటిఫికేషన్ జారీ చేయలేదని అధికారులు తెలిపారు. మణిపూర్‌లో చెలరేగుతున్న జాతుల ఘర్షణపై చర్చించేందుకు వెంటనే శాసనసభను సమావేశపరచాలని ప్రతిపక్ష కాంగ్రెస్‌తోపాటు ఇతర జాతీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా గవర్నర్ సభా నిర్వహణకు అనుమతినివ్వకపోవడంపై కాంగ్రెస్ స్పందిస్తూ ఈ పరిస్థితి రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తుందని వ్యాఖ్యానించింది. ఆదివారం ఇంఫాల్‌లో పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత ఓక్రమ్ ఐబోబి సింగ్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు మాసాలకోసారి అసెంబ్లీ సమావేశమవడం తప్పనిసరని అన్నారు. సాధారణ అసెంబ్లీ సమావేశానికి 15 రోజులు ముందుగా నోటిఫికేషన్ జారీ చేయాల్సి వుంటుంది. గవర్నర్ కార్యాలయం అటువంటి నోటిఫికేషన్ ఏదీ ఇప్పటివరకు జారీ చేయలేదని అధికారులు చెప్పారు. ఈ నెల ఆరంభంలో కేబినెట్ సమావేశమైనప్పుడు 21వ తేదీ నుంచి 12వ మణిపూర్ అసెంబ్లీ నాలుగో సెషన్ సమావేశాలు జరపాల్సిందిగా సిఫార్సు చేసింది. ఈ మేరకు ఆగస్టు 4న అధికారిక ప్రకటన వెలువడింది. మార్చిలో అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. తదుపరి సమావేశాలు సెప్టెంబరు 2లోగా జరగాల్సి వుంది. లేనిపక్షంలో రాజ్యాంగ సంక్షోభం తప్పదని మరో అధికారి వ్యాఖ్యానించారు. ఈలోగా మే నుంచి హింస చెలరేగింది.

**సమావేశాలకు రాలేం : కుకీ ఎంఎల్ఏలు**

రాష్ట్రంలో చెలరేగుతున్న హింస కారణంగా తాము సమావేశానికి హాజరు కాలేమని 10మంది కుకీ ఎంఎల్ఏలు తెలియచేశారు. ఈ సమావేశాలకు దూరంగా వుండాల్సిందిగా నాగా కమ్యూనిటీకి చెందిన మరో 10మంది ఎంఎల్ఎలను యునైటెడ్ నాగా కౌన్సిల్ కోరింది.

# లోకేష్ సమక్షంలో సైకిలెక్కిన యార్లగడ్డ వెంకటరావు ..



విజయవాడ : ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పిన యార్లగడ్డ వెంకట్రావు నేడు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. గన్నవరం నియోజకవర్గం నిడమానూరు క్యాంప్ సైట్ లో లోకేశ్ పసుపు కండువా కప్పి యార్లగడ్డను టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. యార్లగడ్డకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బుద్ధా వెంకన్న, కొల్లు రవీంద్ర, బొండా ఉమ, పంచుమర్తి అనురాధ, వంగవీటి రాధా తదితరులు పాల్గొన్నారు. టీడీపీలో చేరిన యార్లగడ్డకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా, యార్లగడ్డ వెంకట్రావు గన్నవరం నియోజకవర్గంలో వైసిపి కీలకనేతగా ఉన్నారు. ఆయన కొంతకాలంగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. .. గత ఎన్నికల్లో గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావు స్వల్ప తేడాతో ఓడిపోయారు. అప్పుడాయన వైసీపీ తరపున పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయనపై గెలిచిన టీడీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ వైసిపిలో చేరడంతో యార్లగడ్డ అసహనంతో ఉన్నారు.. వైసిపి నుంచి యార్లగడ్డకు ఎటువంటి భరోసా లభించకపోవడంతో ఆ పార్టీని వీడారు.. ఇటీవలే చంద్రబాబును కలిసిన ఆయన నేడు సైకిల్ ఎక్కారు. ఈసారి ఎన్నికల్లోనూ గన్నవరంలో యార్లగడ్డ, వంశీ మధ్య పోరు ఉండే అవకాశాలున్నాయి.

# దొంగ ఓట్లను నమోదు చేయించడం వికృత చేష్ట : పురందేశ్వరి




అమరావతి బ్యూరో : ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ దొంగ ఓట్లను నమోదు చేయించడం అదో రకమైన వికృత చేష్ట అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఓటరు అవగాహనపై పార్టీ శ్రేణులకు రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం నిర్వహించారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజరు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అరాచకాల్లో పోటీపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సునీల్ దేవదర్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం అత్యంత దారుణంగా ముగిసింది.. కానీ, : సోనియా గాంధీ



ఢిల్లీ: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం అత్యంత దారుణమైన రీతిలో ముగిసిందని ఆయన సతీమణి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ న్నారు. అయితే, ఆయన తన కొద్ది రోజుల పాలనలోనే లెక్కలేనన్ని విజయాలు సాధించారని చెప్పారు. ఆదివారం జరిగిన 25వ రాజీవ్ గాంధీ జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో సోనియా పాల్గొని ప్రసంగించారు. మాజీ ప్రధాని రాజకీయ జీవితం చాలా క్రూరమైన రీతిలో ముగిసిందని అన్నారు. 'రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం చాలా క్రూరమైన రీతిలో ముగిసింది. కానీ అతి తక్కువ సమయంలోనే అనేక మైలు రాళ్లను సాధించారు. ఆయన దేశ వైవిధ్యం పట్ల చాలా సున్నితంగా ఉండేవారు. ఎంతో అంకిత భావంతో పనిచేశారు. మహిళా సాధికారత, పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్లలో 1/3 వంతు మహిళల రిజర్వేషన్ కోసం ఎంతగానో పోరాడారు.

# చంద్రయాన్-3: విక్రమ్‌కు వెల్కమ్ చెప్పిన ప్రదాన్




బెంగుళూరు: చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా వెళ్లిన విక్రమ్ ల్యాండర్ దాదాపు చంద్రుడి ఉపరితలానికి చేరుకున్నది. ఎల్లుండి సాయంత్రం చందమామపై ఆ ల్యాండర్ దిగే ఛాన్సు ఉంది. అయితే చంద్రయాన్-2కు చెందిన ఆర్బిటార్ ప్రదాన్ ప్రస్తుతం కక్ష్యలోనే తిరుగుతున్న విషయం తెలిసిందే.ఆ ఆర్బిటార్ .. విక్రమ్‌కు వెల్కమ్ చెప్పింది. ఇస్రో తన ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. వెల్కమ్ బడ్డీ అంటూ ఆ మెసేజ్‌లో పోస్టు చేశారు. చంద్రయాన్-2 ఆర్బిటార్, చంద్రయాన్-3 ల్యాండర్‌తో టూ వే కమ్యూనికేషన్ ఏర్పాటు చేసినట్లు ఇస్రో తెలిపింది. ఆగస్టు 23వ తేదీన సాయంత్రం 5.20 నిమిషాల నుంచి విక్రమ్ ల్యాండింగ్‌పై లైవ్ టెలికాస్ట్ ఉంటుందని ఇస్రో వెల్లడించింది.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV
NEWS IS RIGHT

## 49వ డివిజన్లో పనిచేయని బోరింగ్ పంపు... నడవడానికి వీలు లేకుండా రోడ్లు.. జనసేన పార్టీ నేతలకు చెప్పుకొని బాధపడుతున్న స్థానికులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం రెండో విడతలో భాగంగా 36 వ రోజు 49 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఫ్రైజర్ పేట, శ్రీ మోటూరి హనుమంతరావు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ వద్ద నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ఈ సందర్భంగా



మహేష్ మీడియాతో మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు కూడా రాంపులు ఏర్పాటు చేయాలని, మెట్ల మార్గం ద్వంసం అయ్యి నాచు పట్టి పిల్లలు జారీ కింద పడిపోతున్నారని, వాటి మరమ్మత్తులు చేయించడం లేదని స్థానిక కార్పొరేటర్ మా సమస్యలు పట్టించుకోవడం లేదని, ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని , కొండ ప్రాంతంలో ఉన్నటువంటి వేసుపోగు వీధిలో 10 ఇళ్లకు దారి లేక ఇబ్బంది పడుతున్నాం మెట్లు ఏర్పాటు చెయ్యమని స్థానిక కార్పొరేటర్ కి చెప్పుకుంటే సరైన స్పందన లేదని అని స్థానికులు ఆవేదన..... విన్నకోట వారి వీధిలో దాదాపుగా సవత్సరం నుండి కరెంట్ పోల్ తుప్పు పట్టి ప్రమాదకరం వున్నది దానిని మార్చమని ఎన్ని సార్లు చెప్పిన మార్చడం లేదని, డివిజన్ కి చెందిన సచివాలయాన్ని తీసుకెళ్ళి 56వ డివిజన్ పరిధిలో పెట్టారని, .దానివలన ఫ్రైజర్ పేట పరిసర ప్రాంతాల ప్రజలు సచివాలయంనకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని, ఈ డివిజన్ పరిధిలోనీ ఓట్లను వేరే డివిజన్లో కలిపారని, ఈ డివిజన్లో చాల సవత్సరాల నుండి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చెయ్యడం లేదని, ఉచితంగా ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయిస్తానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నామని, ఫ్రైజర్ పేట లో ఉన్నటువంటి మున్సిపల్ స్కూల్ వేరేచోటికి తరలిపోకుండా ఇక్కడే కొనసాగించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు పశ్చిమ నియోజకవర్గం లోని కొండ ప్రాంత అభివృద్ధి పూర్తిగా విస్మరించారు.. అవినీతి గల వ్యక్తికి మరొక్కసారి అవకాశం ఇవ్వమని పోతిన మహేష్ ఓడిపోయిన నిత్యం ప్రజల్లో వుంటే ప్రజాసమస్యలు మీద పోరాడుతున్నారు. అని ఈ సారి మా సంపూర్ణ మద్దతు మహేష్ కే అని ప్రజలంతా చెప్తున్నారు అని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. అద్దూరి తమ్మారావు.. కత్తి రామయ్య, మోసయ్య,, తమ్మిన రఘు బాబు, సుఖాశీ భాను పిళ్ళా రవికుమార్, గరే మురళి,. పొట్నూరి శ్రీనివాసరావు,, ఎస్ రాము గుప్తా, బోట్టా సాయికుమార్, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు పాలకమండలి నోటిఫికేషన్ విడుదల

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నటువంటి బ్రాహ్మణ విధులు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి .శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కు నూతన పాలకమండలి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈవో శ్రీనివాసరావు ఓ ప్రకటనలోతెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల ప్రకారం. ఆలయంలో దైవభక్తి ఉన్నవారు ఎవరైనా స్థానికలో ఉండాలి. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి నిబంధనల అనుసరించి వారు దరఖాస్తు పూర్తి చేసి 20 రోజుల్లోపు పూర్తి చేసి. కాకినాడలో ఉన్నటువంటి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ వారి కార్యాలయానికి పంపగలరు..

## ట్రైన్ కింద పడిన గొర్రెలు రోడ్డున పడ్డ నిరుపేదలు



రైల్వే కోడూరు ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలోని బోటు మీద పల్లి పంచాయతీలో ఉన్న బి బోటు మీద పల్లి గ్రామంలో నివసిస్తున్న రంపా సుబ్బరాయుడు వారి సతీమణి సుజాత వారి జీవాలు మొన్న అనగా శనివారం మధ్యాహ్నం ఓబులవారి పల్లి నుంచి కృష్ణపట్నం వెళ్లే ట్రైన్ కింద వీరు మేపుతున్న జీవాలు 30 ట్రైన్ కింద పడి తనకలాడుతు చల్లా చదురుగా చనిపోయాయి వీరు కటిక నిరుపేదలు ప్రభుత్వము లేక ఇతర స్వచ్ఛంద సంస్థలతో అయినా మాకు ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నాం అని ఆ నిరుపేదలు బోరున విలపిస్తున్నారు వీరికి సహాయం చేయదలచిన వారు




ఎవరైనా ఉంటే వారి అకౌంట్ కి నేరుగా సహాయం చేయవలసిందిగా కోరుకుంటున్నారు వారి అకౌంట్ నెంబర్, 91038523918, ఐఎఫ్ఎస్సి కోడ్, APGB 0002087, వారి పేరు రంప సుజాత, వీరి మొబైల్ నెంబర్,77026 49622 , సహాయం చేయదలచిన వారు నేరుగా వీరిని సంప్రదించవచ్చు సహాయం చేసి ఈ కుటుంబాన్ని మీరు ఆదుకున్న వారు అవుతారు.

## యుద్ధకళల కేంద్రంగా చీరాలకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు



చీరాల, ఆగష్టు 21, ప్రజాపాలన : ప్రముఖ శాస్త్రీయ సంగీత కళాకారిణి స్వర్గీయ తోట.కాత్యాయిని జన్మదిన సందర్భంగా, "కుప్పం డోజో" యందు, ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్ షోటోకాన్ కరాటే-డో ఆర్గనైజేషన్, శాస్త్రీయ సంగీత కళాకారిణి శ్రీమతి తోట. కాత్యాయిని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారిచే " నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ ఫెస్టివల్ -2" అందరిని విశేషంగా ఆకట్టుకుని, యుద్ధకళల కేంద్రం చీరాలయే అని, మరో సారి రుజువు చేసింది. స్వర్గీయ కాత్యాయని జన్మదినాన్ని పురస్కరించుకొని, "అమ్మ నాన్న అనాధల పుణ్య క్షేత్రం, హైదరాబాద్ నందు అన్న దానం, తదితర పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ "యుద్ధకళల ఫెస్టివల్-2" నందు యుద్ధ కళాకారులు అంతర్జా తీయ కరాటే అండ్ కోబుడో(నన్ చాకు, సాయ్, బో) 40 కటాలు, కర్రసాము, యోగఆసనాలను ప్రదర్శించారు. బెల్ట్ టెస్ట్,డోజో సీనియర్, జూనియర్ కటా(ఇమా జినరీ ఫైట్ )కరాటే, కోబుడో (ఆయుధముల ఒకినవా,జపాన్ కళ) లందు, చిరంజీవి, చరణ్ లు బ్రౌన్ బెల్ట్స్, ఏ. పవ న్ కళ్యాణ్(సిల్వర్ మెడల్), సోహన్ హర్ష, సాయికుమార్, పర్పుల్ బెల్ట్స్ , జి.ధీరజ్ (గోల్డ్ మెడల్), బ్లూ బెల్ట్, టి.హేమ వసంత్, టి.వి.ఎస్. ప్రసన్న కుమార్, కె. దిగ్విజయ్ కుమార్, యస్.కార్తీక, యస్.కె.మనీష్, ఏ. శశాంక్, డోనేష్, యస్.పూజిత్, సుధీష్, తేజస్విని గ్రీన్ బెల్ట్స్,డి. సశ్విన్ సూర్య, యం.విఘ్నేష్, ఏ.నిరంజన్, యన్. యస్.మిత్ర, ఆర్.యస్.కృషిక్ ఆరంజ్ బెల్ట్స్, యమ్.అక్షర, పి.సి.చిరంత్, యస్.దర్శన్, యమ్.వెంకట్, యమ్.చేతన్, యస్.సంజయ్, యస్.తేజుల్, యన్.దివ్యసాయి, యమ్.తెరెసా, యు.సాయి ప్రసన్న, కె. వేద శియోన్, యస్. ప్రీతిక లు ఎల్లో బెల్ట్స్ సాధించారు. డోజో టోర్నమెంట్ నందు, జూనియర్స్ విభాగంలో కృషిక్ (గోల్డ్ మెడల్), డోనేష్(సిల్వర్ మెడల్), కార్తీక (బ్రాంజ్ మెడల్), సీనియర్స్ విభాగంలో సాయి కుమార్ (గోల్డ్ మెడల్), సోహాన్ హర్ష (సిల్వర్ మెడల్), చరణ్(బ్రాంజ్ మెడల్)సాధించారు. "బెస్ట్ ఇన్ స్ట్రక్టర్ అవార్డు-2023" ని "షిహన్ ఎమ్. ఏకాంబరం, బ్లాక్ బెల్ట్ 5వ డాన్, ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ, కుప్పం "బెస్ట్ స్టూడెం ట్ అవార్డు -2023"ని,"అవ్వారు. హనుప్రసాద్, పర్పుల్ బెల్ట్ "చీరాల లు తమ శ్రద్ధాశక్తులు ఆర్గనైజేషన్ పట్ల కనపరచి సాధించారు. 1973 నుండి ఇప్పటికీ యుద్ధకళలు అభ్యసిస్తూ, ఒక సాధారణ విద్యార్థి స్థాయి నుండి, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన నిరంతర విద్యార్థి,పలు యుద్ధ కళల నిపుణుడు", బ్లాక్ బెల్ట్ 8వ డాన్, చీఫ్ టెక్నికల్ డైరెక్టర్, ఇండియా కాంటినెంటల్ ప్రెసిడెంట్, ఇండియన్ యమగుచి, అత్యధిక యుద్ధ కళల సిలబస్ నేర్పించు, ఏకైక మాస్టర్ గా పేరు సాధించి అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులను అంతర్జాతీయ నిపుణులుగా తయారు చేసిన కరాటే భీష్మ హాన్షి టి.వి.రమణ మాట్లాడుతూ,"కటా" అనేది మార్షల్ఆర్ట్స్ నందు అత్యంత ప్రాధాన్యత కలదని, బాహ్యంగా 3 భాగాలు, అంత ర్ముఖంగా 7 భాగాలను అనుసంధానించి, స్టాన్స్, పర్ఫెక్షన్, పంచెస్, బ్లా క్స్, కిక్స్, లుక్స్, కాన్సంట్రేషన్, స్పీడ్, బాలన్స్, పవర్, ఫోకస్, టైంలీ యాక్షన్, మానసిక శక్తులను అనుసంధానించి, చేసే తపస్సు వంటిది అని వివరించారు. తమ ఆర్గనైజేషన్ నందు కరాటే కళ యందలి వివిధ స్టయిల్స్ షోటోకాన్, షిటోర్యు, గోజుర్యు, వాడోర్యు, కోకెన్ షింకాయ్, షోరిన్ ర్యు ను నేర్పిస్తామని, ఎందు కంటే ఒక్కొక్క స్టైల్ ఒక్కొక్క ప్రత్యే కత, మెళుకువలు కలిగి ఉంటాయని, అవన్నీ నేర్చుకున్నప్పుడే, పరిపూర్ణ కరాటే కళను నేర్చుకోవటం జరుగుతుందని, అలా పరిపూర్ణ కళలను నేర్పించే ఏకైక ఆర్గనైజేషన్ "ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్ షాటోకాన్ కరాటే-డో ఆర్గనైజేషన్" అని తెలిపారు. తమ పిల్లల ఔన్నత్యానికి కృషి చేస్తూ నిరంతరం వారి ఆరోగ్యం, క్రమశిక్షణకు దోహద పడుతున్న హాన్షి టి.వి.రమణ, షిహన్ యం.ఏకాంబరం లకు, విద్యార్థిని విద్యార్థుల తల్లితం డ్రులు సన్మానం చేసి కొనియాడారు. సహ శిక్షకులుగా ఇ.జ్యోతిష్, ఇ.మోక్షిత్, బాలసుబ్రమణ్యం, దేవన,యమ్.ఎల్లాప్రసాద్ లు పాల్గొన్నారు.

## జిపిఎస్ కోసం ఆర్డినెన్స్..

(మొదటి పేజీ తరువాయి)

. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉద్యోగులు మన రాష్ట్రంలో 3.97లక్షల మంది ఉండగా, 2019 నుంచి తమ నాలుగున్నరేళ్ల పాలనలో 2,06,638 లక్షలమందికి శాశ్వత ఉద్యోగాలిచ్చామన్నారు. ప్రభుత్వ డెలివరి సిస్టమ్లో బలపడాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులర్ చేసే విషయంలో ముందు ఐదు సంవత్సరాలు ఇస్తే సరిపోతుందని అనుకున్నామని, జిల్లా పర్యటనలు మొదలు పెట్టిన తర్వాత వచ్చే వినతుల దృష్ట్యా 2014 వరకు పరిగణలోకి తీసుకుని క్యాబినెట్లో పెట్టి వారిని రెగ్యులర్ చేసినట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచామని, తమ పాలనలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజనం, ఆయాలు, హెూమ్గార్డులకు జీతాలు పెంచామన్నారు. కోవిడ్ తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పడిపోయినా ఉద్యోగులకు వేతనాలు, పేదలకు డిబిటి ద్వారా సంక్షేమ పథకాలు అందించామని సిఎం తెలిపారు. ఎపి ఎన్జిఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత సిఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని జిల్లాల్లో పనిచేసే ఉద్యోగులకు సమానంగా 16శాతం హెచ్ఆర్ఎ తీసుకొచ్చారన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను రూపొందించడంతో పాటు ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. పెండింగ్లో ఉన్న రెండు డిఎలను ఇవ్వాలని, వైద్య ఆరోగ్యశాఖలోని మహిళా ఉద్యోగులకు ఐదు రోజులు అడిషనల్ సెలవులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందైనా ఐఆర్ ప్రకటిస్తారనే నమ్మకం ఉద్యోగుల్లో ఉందని, జిపిఎస్ విధానానికి తాము ఆమోదం తెలిపినప్పటికీ కాంట్రిబ్యూషన్ లేని పెన్షన్ విధానాన్ని ఉద్యోగులు కోరుకుంటున్నట్లు బండి వెల్లడించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఎంతో కొంత జీతాలు పెంచాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ఉద్యోగులను రాజకీయంగా ఎలా వాడుకోవాలా అని చూసిందన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో ఉద్యోగులు ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్రెడ్డి (ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం), మంత్రులు ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, విజయవాడ సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు వైసిపి ఇన్చార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ రుహుల్లా, ఎపి ఎన్జిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, హృదయరాజుతోపాటు పలువురు యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సంక్షోభం... ముంగిట మణిపూర్

(మొదటి పేజీ తరువాయి)

**సుప్రీంకోర్టుకు 3 నివేదికలు అందజేసిన గీతామిట్టల్ కమిటీ**

ఘర్షణలు, హింస, కాల్పులు, గృహ దహనాల్లో ధ్వంసమైన వేలాది కీలక పత్రాలను తిరిగి రూపొందించి బాధితులకు సాధ్యమైనంత త్వరగా అందచేయాలని గీతామిట్టల్ కమిటీ సూచించింది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు మూడు నివేదికలను అందచేసింది. మణిపూర్ ప్రజలకు చట్టబద్ధ పాలన పట్ల తిరిగి విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన సూచనలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ఈ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కీలక పత్రాల పునర్నిర్మాణ బాధ్యతలను చేపట్టేందుకు నోడల్ అధికారిని నియమించాలని కమిటీ సూచించిందని నివేదికలను పరిశీలించిన తర్వాత చంద్రచూడ్ తెలిపారు. మణిపూర్ బాధిత నష్టపరిహార పథకం (ఎంవిసిఎస్)కి సంబంధించి కమిటీ రెండో నివేదికను అందజేసింది. ఆ పథకాన్ని ఇంకా గణనీయమైన రీతిలో మెరుగుపరచాల్సి వుందని కమిటీ అభిప్రాయపడిందని చంద్రచూడ్ చెప్పారు. బాధితులు మరో సంక్షేమ పథకంలో ప్రయోజనం పొందుతున్నట్లైతే వారు ఎంవిసిఎస్ కింద ప్రయోజనాలకు అర్హులు కాకపోవడాన్ని కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి పరిమితులు, నిషేధం లేవని కోర్టు పేర్కొంది. ఇతర రాష్ట్రాల్లో, బాధితుడు మరే ఇతర పథకం కిందైనా ప్రయోజనం పొందుతున్నట్లైతే, ఈ పథకం కింద నష్టపరిహారాన్ని నిర్ణయించేటప్పుడు దాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటారని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. దీనిపై విచారణను కోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది.

## శాస్త్రీయ పద్ధతిలో పాడి పోషణ మేలైన పశుగ్రాసాలు ఆర్థిక అభివృద్ధికి దోహదం: వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి



మధిర రూరల్ ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంనందు పశు ఆరోగ్య వైద్య శిబిరం మండల పశు సంవర్ధక శాఖ డాక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ వైద్య శిబిరంను వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి తొగరు వరలక్ష్మి ప్రారంభించినారు. ఈ సందర్భంగా పాడి పశువుల పోషకులను ఉద్దేశించి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి, బలవర్ధకమైన మేలైన పశుగ్రాసాలతో అధిక ఉత్పత్తి ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని సందర్భంగా తెలిపారుఈ వైద్య శిబిరాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేసి, నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో అధికారులు వి ఎల్ ఓ రఫీ అహ్మద్, కొండల రావు, వెంకటేశ్వర్లు, జాన్ బీ, గోపాల మిత్రులు వలరాజు, అప్పారావు, వెంకటేశ్వర్లు తదితరులు పెద్దలు తొగరు ఓంకార్, మేడికొండ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వల్లే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకై 5లక్షల ఆర్థిక సహాయం



మధిర రూరల్ ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో సోమవారం నాడు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మధిర మండలం లితొండల గోపవరం, ఖమ్మంపాడులి గ్రామాల్లో బూత్ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. బూత్ కమిటీల ఇన్చార్జ్ ఈ సందర్భంగాబండారు నరసింహారావులి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల సొంతింటి కల నెరవేర్చందుకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు 5లక్షల సహాయం అందిస్తామని, ఆడబిడ్డలకు 500/రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే వారికి 5000/-రూపాయల పెన్షన్ అందిస్తామని,18సం"లు పైబడిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటర్, మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 5లక్షల వరకు ఉచిత వైద్యం, మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగులకు 4వేల నిరుద్యోగ భృతి అందిస్తామని,అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందిస్తుందని సవివరంగా వివరించారుఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి కాంగ్రెస్ పార్టీ నాయకులు లినిడమనూరు వంశీకృష్ణలి కంభంపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు లిముప్పా వెంకయ్య బాబులి తొండల గోపారం గ్రామ శాఖ అధ్యక్షుడు లిచేబ్రోలు కృష్ణ, ఎస్ కే కన్నా సాహెబ్లి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చేందుకు కృషి చేయాలి

**లక్ష్మీపురంలో బూత్ లెవల్ సమావేశం విజయవంతం**



బోనకల్ ,ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మధిర శాసనసభ్యులు సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదేశ అనుసారం సోమవారం గ్రామాల్లోని బూత్ లెవెల్ కమిటీల అధ్యక్షులు చేబోలు వెంకటేశ్వరరావు, ఉమ్మనేని రమేష్, ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోని పార్టీ బలోపేతం, గ్రామాల్లోని ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులు పై చర్చ, దళిత బంధు. బీసీ బందు. మైనార్టీ బందు.లపై అవగాహన కల్పించడం జరిగింది.మధిర నియోజకవర్గంలో ఎలాంటి బంధు లైన బిల్లు పాస్ కావాలన్న మధిర ఎమ్మెల్యే సంతకం తప్పనిసరి అని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బూటకపు నాయకులు చేసే ప్రచారాలకు, ప్రలోభాలకు లొంగొద్దని, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మరి రామారావు, కీలారు వెంకటేశ్వర్లు, నాయకులు చింతల గోవిందరావు, ఈదరా వెంకటేశ్వర్లు, పెద్దప్రోలు మురళి, యంగల గౌతమ్, ఇరుగు రాజేష్, మర్రి సీతారాములు, రమేష్, ఇరుగు లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వైసిపి పార్టీ అధ్యక్షుడుగా భాస్కరరావు నియామకం



పెనుగంచిప్రోలుఆగష్టు21ప్రజాపాలనప్రతినిధి మం డ లపరిధిలో అనిగిండ్లపాడు గ్రామం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనక పుడి భాస్కరరావుని నియమించారువీరికి సోమవా రం జగ్గయ్యపేట పట్టణంలో బి ఫంక్షన్ హాల్ నందు జగ్గయ్యపేట నియోజకవర్గం స్థాయిలో మండల పా ర్టీలో మార్చటం లో భాగంగా సచివాలయం కన్వీనర్ల ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమంలో సందర్భంగా ఈ కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా శాసనసభ్యులు ఉదయభాను మాట్లాడుతూపెనుగంచిప్రోలు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్య తలు స్వీకరించిన కనకపుడి భాస్కరరావును మండ లం అన్ని వర్గ ప్రజలకు సమయంగా ఉండి సోదరుభా వంతో పార్టీ బలోపేతం చేయాలని అన్నారు అదేవి ధంగా భాస్కరరావు మాట్లాడుతూ నాకు అప్పచెప్పిన బాధ్యతను అందరినీ ప్రేమతో అనుసరిస్తూ ప్రతి ఒ క్కరిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం చేకూ రుస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**



చీరాల, ఆగష్టు 21, ప్రజాపాలన : రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, రైతులందరూ పంట నమోదు చేయించుకుని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి కోరారు. చీరాల మండ లం, తోట వారి పాలెం పంచాయితీ పరిధిలో జరుగుతున్న, ఖరీఫ్ పంట నమోదు కార్యక్రమాన్ని, సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి ప్రారం భించారు. గండూరు సరస్వతి అనే మహిళ రైతు పంట పొలంలో, వారి ఫోటో తీసి, ఆర్.బి.కె వి.ఏ.ఏ, ఆర్.బి.కె. సిబ్బంది పంట నమోదు చేసే కార్యక్రమాన్ని, స్వయంగా ఛైర్మన్ రమణారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమణా రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని ఆర్.బి.కె.కేంద్రాల పరిధిలో, పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందని, పంట నమోదు లేనిచో ప్రభుత్వ నుండి వచ్చే సబ్సిడీ, పంట నష్ట పరి హారం, రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్నా, పంట నమోదు తప్పనిసరిగా ఉండాలని చైర్మన్ రమణారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, మండల సభ్యులు గండూరి వెంకట్రావు, ఆర్.బి.కె వి.ఏ.ఏ ప్రసన్న, మహిళారైతు సరస్వతి పాల్గొన్నారు.

# నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి



నూజివీడు, ఆగస్టు 21, ప్రజాపాలన ప్రతినిధి:టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఏలూరు జిల్లా టిడిపి ఇన్చార్జి గన్ని వీరాంజనేయులు అన్నారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి యువగళం పాదయాత్ర రూట్ మ్యాప్ ను గన్ని వీరాంజనేయులు పరిశీలించారు. అనంతరంనూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సోమవారం మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలం, కొత్త మల్లవల్లి గ్రామంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రూట్ మ్యాప్ ను ఏలూరు పార్లమెంటరీ నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ గన్ని వీరాంజనేయులు సోమవారం సాయంత్రం పరిశీలించారు. కృష్ణాజిల్లాలోని బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామం నుండి ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో గల మీర్జాపురం గ్రామంలోకి ఈనెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు యువ నేత నారా లోకేష్ పాదయాత్ర ప్రవేశించనుందన్నారు. ఈ నేపథ్యం లో నూజివీడు, చింతలపూడి, దెందులూరు, ఏలూరు సమీపము లోని నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా హాజరై మీర్జాపురంలో యువ నేత నారా లోకేష్ కు ఘన స్వాగతం పలకాల న్నారు. ఇప్పటికే నారా లోకేష్ పాదయాత్రతో ఏపీ సీఎం జగన్ వెన్నులో వణుకు ప్రారంభమైం దన్నారు. బూతుల మంత్రులు, గుట్కా నాయకులు ఏమి మాట్లాడు తున్నారో తెలియని స్థితిలోకి వెళ్లిపోయారని, టిడిపి విజయాన్ని వైసిపి నేతలే ఖరారు చేస్తున్నట్లు చెప్పారు. "జగన్ సైకో పాలన పోవాలి... నారా చంద్రబాబు నాయకత్వంలో సైకిల్ పాలన రావాలి" అని రాష్ట్ర ప్రజలంతా నినదిస్తున్నట్లు చెప్పారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు దోపిడీకి గురయ్యారని, నిత్యవసర ధరలు రోజురోజుకీ మండిపోతున్నా యని, గ్యాస్, పెట్రోల్ ఉత్పత్తులు, విద్యుత్ ఛార్జీలు సామాన్యులు మోయలేని భారంగా పరిణమించి నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపచేయాలన్నా, అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నా నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అనివార్యంగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అపర మేధావిగా, పరిపాలనా దక్షునిగా ప్రపంచ దేశాలలో కొనియాడ పడుతున్న నారా చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం ఓ గాడిన పడుతుందన్నారు. జగన్ పాలనలో శతాబ్ది కాలం అభివృద్ధిలో వెనక్కు వెళ్లిందని వివరించారు. విజినరీ సీఎం గా చంద్రబాబును ప్రపంచ దేశాలు ప్రశంసించిన సందర్భాలను ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయడం తెలుగు తమ్ముళ్ల ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. విభేదాలను విడనాడండి, పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి అంటూ పిలుపునిచ్చారు. లోకేష్ పాదయాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ముద్దరబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, టిడిపి నాయకులు అట్లూరి రమేష్, అట్లూరి నరేంద్ర, మునునూరు రాజబాబు, మల్లిశెట్టి జగదీష్, యనమదల నాని, జగ్గవరపు వెంకటరెడ్డి, మీర్జాపురం నాయకులు గోళ్ళ భాస్కరరావు, కన్నికంటి శ్రీనివాసరావు, గోళ్ళ చిన్ని, గోళ్ళ విజయరాజు, అట్లూరి వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ శివశంకర్, గొల్లపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు విస్తరించాలి



ఏలూరు, ఆగస్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు విస్తరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వైద్యాధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాలోని సిహెచ్ సి సూపరింటెండెంట్ లు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తో కలిసి జిల్లాస్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ పథకాల ప్రగతిపై మండలాల వారీగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శాఖకు సంబంధించి సిహెచ్ సి లో స్పెషలిస్ట డాక్టర్లు, నెలవారీ డెలివరీలు, సిహెచ్ సి నూతన భవనాలు, తదితర అంశాలపై సిహెచ్ సి సూపరింటెండెంట్లను మండలాలవారీగా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. డెలివరీలు తక్కువగా నమోదు అవుతున్న సిహెచ్ సి కేంద్రాల పనితీరుపై ఆయన ఆరా తీశారు. సిహెచ్ సి పరిధిలో స్పెషలిస్టుల డాక్టర్ల ఫోటోలు, వారి పూర్తి వివరాలతో ప్రతి ఆసుపత్రిలోను బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డియంహెచ్ఓ, డిసిహెచ్ లను కలెక్టర్ ఆదేశించారు. సిహెచ్ సి నూతన భవనాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎపియంఎస్ఐడిసి అధికారిని కలెక్టర్ అదేశించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ వాహనాలపై కూడా ఆయా డాక్టర్ల యొక్క సమాచారం తెలిపే పోస్టర్లను ఏర్పాటు చేసినందువల్ల ఆయా వైద్యులు అందించే సేవలపై ప్రజలకు అవగాహన కలుగుతుందని తద్వారా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే ఎక్కువ డెలివరీలు అవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సిహెచ్ సి లో ఉన్న సమస్యలను ఆయాఆసుపత్రుల సూపరింటెం డెంట్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో చేపట్టిన భూ రీసర్వే మరియు స్టోన్ ప్లాంటేషన్ల పై కలెక్టర్ మండలాల వారీగా తహశీల్దార్లతో సమీక్షించారు. తక్కువ స్టోన్ ప్లాంటేషన్ చేసిన మండల తహశీల్దార్ల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 31వ తేదీలోగా భూ రీసర్వే పనులు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయిలో రీ ఓపెనింగ్ అర్జీలపై ఆయన సమీక్షిస్తూ వాటికి గల కారణాలను తహశీల్దార్లు, యంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. రీ ఓపెనింగ్ అర్జీలు రాకుండా అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఎండార్స్ మెంట్ ను అర్జీదారునికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిషన్ జిఇఆర్, నాడు-నేడు పనుల ప్రగతిని సమీక్షించారు. ఉపాధిహామీ, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, ఆకస్మిక తనిఖీలు, జిజియంపి, ఎస్ డిజి తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎవిఎన్ఎస్ మూర్తి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, వ్యవసాయశాఖ జేడి వై.రామకృష్ణ, డిఇఓ శ్యామ్ సుందర్, డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డియంహెచ్ఓ డా. డి. ఆశ, డిసిహెచ్ డా. ఎవిఆర్ మోహన్, సిపిఓ శ్రీనివాస్, జియస్ డబ్ల్యూఎస్ కో ఆర్డినేటర్ రమణ, పశు సంవర్ధకశాఖ జేడి జి. నెహ్రూబాబు, తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# 287 స్పందన అర్జీలు స్వీకరణ

**స్పందన అర్జీలను త్వరితగతిన నాణ్యతతో పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్**



ఏలూరు,ఆగస్టు 21, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా పరిష్కార తీరు నాణ్యతతో ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల స్వీకరణ పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఆర్ఓ ఎవిఎన్ఎస్ మూర్తి, డిఆర్డిఏ పిడి విజయరాజు, ఆర్డిఓ కె. పెంచల కిషోర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ రోజు నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 287 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల పరిష్కారం ప్రజలు సంతృప్తి చెందేలా ఉండాలన్నారు. అర్జీలను రీ ఓపెనింగ్ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి అర్జీలను పరిష్కరించి అర్జీదారులకు ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. అర్జీలు పరిశీలనలో భాగంగా నియమించిన జిల్లా ఆడిట్ అధికారులు అర్జీల పరిశీలనలో ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచాలని అన్నారు. ప్రజలు నుండి అందిన అర్జీల పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. సోమవారం వచ్చిన అర్జీలలో కొయ్యలగూడెం కు చెందిన పోలిన శివగంగకుమార్ తన భూమి 9.5 సెంట్లు 22ఎ లో చూపిస్తుందని ఆన్లైన్ లో 22ఎ నుండి తొలగించి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వీలు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చల్లచింతలపూడికి చెందిన వడ్లపూడి రామ్మోహనరావు తనకు ద్వారకా తిరుమల మండలం మెట్టు పంగిడిగూడెం గ్రామంలో సర్వే నెం. 154/2 లో 3 ఎకరాలు 77సెంట్లు కు గాను 20 సెంట్లకు పడమరకు ఉన్న తన భూమిని ఒక వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివానపురంకు చెందిన మధ్యాహ్నపు సత్యవతి లక్ష్మీపురంలో తన భూమికి సంబంధించి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. నిడమర్రు మండలం చిననింద్రకొలను కు చెందిన కాళెపల్లి ఇందిరాదేవి తమ గాంధీ స్వయం సహాయ సంఘానికి సున్నావడ్డీ పథకం వర్తింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 22, ఆగష్టు 2023

# నాడే చెప్పిన బాబా సాహెబ్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గంలోనే దళితుల, ఆదివాసీల, స్త్రీల రక్షణ కోసం ప్రజాస్వామ్య లౌకికవాద సోషలిస్టు భావజాలంతో ఉన్నవారందరం కలసి ఏక కంఠంతో పోరాటం చేయాలి. మణిపూర్‌లో జరుగుతున్న అత్యాచారాలు, మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘట్టాల మీద ప్రధాని మోదీ 80 రోజులు నోరు విప్పకపోవడానికి కారణమేమిటని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ఈ అఘాయిత్యాలు జూలై 19న బయటకు వచ్చిన వీడియో ద్వారా ప్రపంచమంతా వీక్షించింది. ఈ ఘటనలో ముఖ్యపాత్ర వహించిన మణిపూర్ పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని, మణిపూర్ పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను ఆగస్టు 7న స్వయంగా హాజరు కావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇద్దరు మహిళలపై అత్యాచారం జరిగిన తర్వాత కూడా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఎందుకు జాప్యం చేశారని సుప్రీంకోర్టు అడిగింది. సుప్రీంకోర్టు ఇటీవల అనేక విషయాల్లో రాజ్యాంగేతర శక్తిగా ప్రభుత్వం నడుస్తున్నదని హెచ్చరిస్తూ వస్తున్నది. ఈ ఘటన మీద హెూంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటన అనేక అనుమానాలకు దారితీస్తుంది. గుజరాత్‌లో ఒక వర్గానికి 2022లో బుద్ధి చెప్పిన తర్వాత అక్కడ మతఘర్షణలు ఆగిపోయాయని హెూంమంత్రి అంటున్నారు. 2022 నుంచి హిందువులకు భయపడి ముస్లింలు అక్కడ జీవిస్తున్నారని అర్థం. కుకీల అటవీ భూములను మెయితీలకు కట్టబెట్టి అడవిపై ఆధిపత్యం వహించాలనేది మణిపూర్‌లో పన్నిన వ్యూహం. ముఖ్యంగా కుకీలు అడవి సంపదనంతా రక్షిస్తూ వచ్చారు. అడవి సంపదలో ప్రధానంగా గ్రానైట్, ప్లాటినం మెటల్స్, ఎలిమెంట్స్, నికిల్, కాపర్, బొగ్గు, పెట్రోలియం ఇంకా ఎంతో విలువైన ఖనిజ సంపదను వారు భారతదేశానికి ఒక ఘన నిక్షేపంగా కాపాడుతూ వచ్చారు. దానికి కారణం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు చట్టపరమైన, రాజ్యాంగపరమైన హక్కులున్నాయి. ఈ హక్కుల ప్రకారం అక్కడ మైనింగ్‌ను దోపిడీ చేయడానికి కార్పొరేట్లకు అవకాశం లేదు. అందుకే వాళ్లు విధ్వంసానికి పూనుకున్నారు. ఈ రోజున ఈశాన్య రాష్ట్రాలు భారతదేశానికి ఆయువులు. ఈశాన్య రాష్ట్రాల్లో భారత ఉపఖండం మూలాలున్నాయి. ఈ భారతదేశాన్ని జయించిన ఆర్యులు, కుషానులు, అరబ్బులు, తురుష్కులు ఎవరూ కూడా ఈశాన్యాన్ని ముట్టుకోలేకపోయారు. తాకట్టులోకి భారతదేశం వెళ్తున్నప్పుడు కూడా ఈశాన్యం తనను తాను కాపాడుకుంది. గిరిజనుల పోరాటాల వల్ల సంపదను కాపాడుతుంది. మణిపూర్‌లో భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడానికి, క్రైస్తవులపై దాడి చేయడానికి వెనకాడటం లేదు. అది ప్రపంచమంతా అర్థం చేసుకుంది. ముస్లింల మీద, క్రైస్తవుల మీద, బౌద్ధుల మీద, జైనుల మీద చేస్తున్న దాడులు వెనక మొత్తం భారతదేశాన్ని గుప్పెట్లో తీసుకోవాలని, భారతదేశ వనరులన్నీ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసి తద్వారా మిగిలిన జాతులన్నింటిని ధ్వంసం చేయాలనే భావన మనకు కనిపిస్తుంది. నిజానికి గిరిజనులు అక్కడ ఎందుకు క్రైస్తవులైనారు. వారు క్రైస్తవులు అవ్వడం వల్ల వారికి కలిగిన లాభమేమిటి? అక్కడ గిరిజన పిల్లలు ఎక్కువ మంది ఈ రోజు అన్ని సెంట్రల్ యూనివర్సిటీల్లో చదవగలుగుతున్నారంటే ఇంగ్లీషు విద్యను చదవడానికి క్రైస్తవ మతాన్ని వారు ఆశ్రయించారు. మణిపూర్ హింస గురించి బీజేపీలోనే వ్యతిరేకత పెల్లుబుకింది. బీజేపీ ఎమ్మెల్యే పోలిన్ లాల్ హెూకిప్ మహిళలను నగ్నంగా ఊరేగించడం మీద తీవ్ర ఆక్షేపణ తెలిపారు. మణిపూర్‌లో చెలరేగుతున్న హింస కేవలం శాంతిభద్రతల సమస్య కాదని, దీనివెనుక భారీ కుట్ర ఉన్నదని ఆ రాష్ట్ర అధికార బీజేపీ ఎమ్మెల్యే పోలిన్‌లాల్ హెూకిప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళల నగ్న వీడియో బయటకు రాకుంటే ప్రధానమంత్రి మోదీ అసలు మాట్లాడేవారే కాదన్నారు. హింస మొదలైనప్పుడే సమస్యను చెప్పుకొనేందుకు ప్రధాని అపాయింట్‌మెంట్ అడిగామని, ఇప్పటికీ కలిసేందుకు ఆయన అంగీకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హింసకు మైతే మిలిషియాతో పాటు పోలీసులూ కారణమని విమర్శించారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ గిరిజన రచయితలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి లేఖ రాశారు. 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 86 మంది గిరిజన రచయితలు ఈ లేఖపై సంతకాలు చేశారు. 'సువిశాలమైన, సాంస్కృతిక వైవిధ్యం కలిగిన దేశానికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు సహాయం చేయాలి' అని దేశంలోని కోట్లాది మంది గిరిజనుల తరపున 'ఆల్ ఇండియా ఫస్ట్ నేషన్స్' (స్వదేశీ, ఆదివాసీ) రచయితల సదస్సు సభ్యులు లేఖలో విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలలుగా మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండ పట్ల దేశవ్యాప్తంగా ప్రజలు, తాము దిగ్భ్రాంతి చెందామనీ, విచారం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇద్దరు కుకీ, గిరిజన మహిళలను బందీలుగా చేసి, క్రూరంగా హింసించడం ఇది భారతదేశంలోని 700కు పైగా గిరిజన సంఘాలను మాత్రమే కాకుండా మొత్తం పౌర సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. దేశంలోని ఆదివాసీ సాహితీవేత్తలమైన తాము ఈ హీనమైన, అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన మహిళలపై క్రూరమైన దాడికి పాల్పడిన ప్రత్యక్ష, పరోక్ష నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ విషయాన్ని కొందరు లౌకికవాదులు ఇలా విశ్లేషిస్తున్నారు. మణిపూర్ విషాదం జాతి సంహారం లేదా జాతి ప్రక్షాళనకు ఆరంభమే. అవును, సందేహం లేదు జాతి ప్రక్షాళన (ఎథ్నిక్ క్లీన్సింగ్) ఒక భయానక పదబంధం ఇప్పుడది భారత్‌ను వెన్నాడుతోంది, పీడిస్తున్నది. జాతిపరంగా ఒక సజాతీయ భౌగోళిక ప్రాంతాన్ని నెలకొల్పేందుకు అవాంఛిత ఉపజాతి సభ్యులను (దేశ బహిష్కృతులను చేయడం, స్థాన చలనం కలిగించడం లేదా మూకుమ్మడిగా హతమార్చడం ద్వారా) సంపూర్ణంగా వదిలించుకోవడమే జాతి ప్రక్షాళన అని హిస్టరీ. కామ్ వెబ్‌సైట్ ఎడిటర్స్ నిర్వచించారు. ఎథ్నిక్ క్లీన్సింగ్‌కు ఉదాహరణలుగా మొదటి ప్రపంచ యుద్ధకాలంలో ఆర్మేనియన్ల ఊచకోత, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 60 లక్షల మంది యూరోపియన్ యూదుల మారణహెూమాన్ని చరిత్రకారులు పేర్కొంటారు. ఐరోపాలో సెర్బియా, కొన్ని ఆఫ్రికన్ దేశాలు కూడా జాతి ప్రక్షాళనను చవిచూశాయి. స్వాతంత్ర్యానికి పూర్వం భారత రాజ్యాంగం గుర్తించింది. మూడు ప్రధాన జాతుల వారికి మణిపూర్ నెలవు. తమ నాగరికత కొన్ని వేల ఏండ్ల నాటిదని గొప్పలు చెప్పుకొనే ఈ దేశంలో ఈ ఆదిమవాసులు నేటికీ ప్రాచీన కాలంనాటి దుర్భర అనాగరిక పరిస్థితిలోనే నివసిస్తున్నారంటే ఏమనాలి? కానీ, ఇది మాత్రం నగ్నసత్యం. ఇన్ని వేల ఏండ్లుగా ఈ దురదృష్టవంతులు నాగరికులు కాలేకపోవడం ఒక్కటే కాక ఇందులో కొందరు దుష్టవృత్తులను అవలంబించే దుస్థితికి దిగజారి నేరస్త జాతులు (క్రిమినల్స్)గా పరిగణించబడుతున్నారు. కోటి ముప్పై లక్షల మంది, నాగరికత మధ్య బతుకుతూ అనాగరిక ఘోర దుస్థితిలో ఉండిపోవడం! పైగా వంశపరంపరగా నేరస్థులుగా బతుకడం! దీనికి పాలకులు సిగ్గయినా పడకపోవడం! ప్రపంచంలో ఎక్కడా లేని విచిత్ర పరిస్థితి ఇది. ఈ లజ్జాకరమైన పరిస్థితికి ఏమిటి కారణం? ఈ ఆదిమవాసులను నాగరికులుగా మార్చడానికి, గౌరవప్రదమైన వృత్తులు చేపట్టేలాగ చేయడానికి అసలు ప్రయత్నమే జరగలేదు. ఎందువల్ల?

# నినాదంగానే మిగిలిన "సామాజిక న్యాయం"




సమాజంలో చట్టపరంగ వివక్షలు లేకుండా అందరికీ సమన్యాయం సమానహక్కులు బాధ్యతలు సమాన గౌరవం జరగాలనే లక్ష్యంతో సామాజిక న్యాయాన్ని భారత రాజ్యాంగంలో చేర్చారు. ప్రజలహక్కుల రక్షణ సామాజిక న్యాయం'కల్పన కోసం దోపిడీ ' పేదరికం సామాజిక ఆర్థిక అసమానతలు'ప్రాంతీయ అసమానతలు ఆకలిచావులు అల్పపౌస్టి కాహారం నిరుద్యోగ'సమస్య పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గణనీయమైన కృషి చేస్తున్నాయి. వివక్షత లేని సమాజం కోసం విలువలు 'స్వేచ్ఛ వ్యక్తిగౌరవం'భద్రత ప్రాథమిక హక్కుల రక్షణ మహిళా హక్కుల రక్షణ మానవ హక్కుల రక్షణ బాలల హక్కుల రక్షణ అమలులో వివక్షత నిర్లక్ష్యం లేకుండ అందరికీ సామాజిక న్యాయం అందుబాటులో ఉండేట్లు చూడడం ప్రభుత్వాల బాధ్యత. ప్రభుత్వం అవకాశాలు అందరికీ సమంగా వర్తింప జేయడం ప్రగతి అభివృద్ధి కొరకు జరిగే కృషిలో పేదవర్గాలను భాగస్వాములను చేస్తూ సంతులిత ఆర్థిక పంపిణీ ద్వారా పంపిణీ న్యాయం చేకూర్చి పేదల జీవనప్రమాణాలు కొనుగోలుశక్తిని పెంచే ఉత్పాదకతకు ప్రాధాన్యత ఇచ్చే ప్రజోపయోగ పథకాలు అమలు చేస్తున్నాయి. .

**శాంతి సామరస్యం భద్రత**

సమాజములో విభిన్న సామాజిక వర్గాల మధ్య శాంతి భద్రతలు రక్షణ కల్పిస్తూ సంఘీబావం సామరస్యం సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. దేశంలో వివిధ కులాలు సామాజిక వర్గాల మధ్య సమరసత సౌభ్రాతృత్వం నెలకొల్పడం. మెరుగైన మానవ సంబంధాలతో మానవ హక్కుల రక్షణ ప్రాథమిక స్వేచ్ఛలకు రక్షణ గౌరవం ఇనుమడింప చెయ్యాలి.

**సమాజ వనరులు అందరివి**

సమాజంలోని వనరులు అందరివి వనరులపై కొందరికి ఆధిపత్యం ఉండ కూడదు. దేశవ్యాప్తంగా స్త్రీ పురుష లింగ వివక్ష చూపకుండా అన్ని వయస్సుల వారికి సమాన అవకాశాలతో పాటు సామాజిక న్యాయం అందించాలి. లింగ సమానత్వం ప్రజల హక్కుల రక్షణ వలస వచ్చిన వారి హక్కుల రక్షణ'భద్రతకు భరోస ఇవ్వాలి. '

లిప్రభుత్వం పీడన దోపిడీ అరికట్టాలిలి ప్రభుత్వం సామాజిక న్యాయ కల్పన ద్వార ప్రాంతీయ సాంస్కృతిక పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న అవరోధాలను తొలగించాలి .హరిజనగిరిజన'బి 'సి 'మహిళా యువజన. మైనారిటీ వర్గాల మీద జరుగుతున్న పీడన దోపిడిని అరికట్టాలి. నిరుద్యోగం ఆర్థిక అసమానతలు పేదరికం ఆకలి చావులు అల్పపౌష్టికాహారం సమస్యలు పరిష్కరించాలి. సంపూర్ణ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. వ్యక్తిగౌరవంసామాజికం న్యాయం సిద్ధించాలంటే సమాజంలో అన్ని సామాజిక వర్గాలకు వనరులు ఆదాయ పంపిణీ సక్రమంగా జరుగాల్థానిక సంస్థల్లో మహిల రిజర్వేషన్ బాలకార్మిక వ్యవస్థ రద్దు"భేటీ బచావో భేటీ పడావో పథకం పేధవర్గాలకు అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వరంగం. విస్తరించాలిలి. రావణా సౌకర్యాలు మెరుగు పరచాలి. సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రభుత్వ గ్రాంటులతో. నడుస్తున్న ప్రైవేట్ రంగ సంస్థల్లో రిజర్వేషన్స్ అమలు చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలి ప్రభుత్వరంగలో సామాజిక ప్రయోజనకర పెట్టుబడులు పెరగాలి. దళితులకు పీడిత వర్గాలకు ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించాలి. విద్య వైద్యం ఆరోగ్యం గృహవసతి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పేదరిక నిర్మూలనకు ప్రత్యేక అభివృధి వ్యూహాలను అమలు చేయాలి

**రిజర్వేషన్లు అమలు**

హరిజన గిరిజన బలహీనవర్గాల మీద జరిగే అత్యాచారాలను అరికట్టాలి. పౌరహక్కులు రక్షించబడాలి. ఎస్సీ'ఎస్టీ'బీ'సీ'లకు విద్య ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్స్ సక్రమంగా అమలు చేయాలి. గిరిజనులకు భూమి మీదహక్కులు వారి సంస్కృతి రక్షణ ఉచితన్యాయ సహాయం అందించి వారి హక్కులను రక్షణ కల్పించాలి.

**కామన్ సివిల్కోడ్**

మహిళలకు దేవాలయాల ప్రవేశం కామన్ సివిల్ కోడ్ మహిళాహక్కుల రక్షణ సాంస్కృతిక ఆర్థిక రంగాలలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం మహిళల స్వశక్తికరణ మహిళా సాధికారిత .యువత సాధికారిత వ్యక్తిగౌరవం భద్రత లింగ సమానత్వం అందరికీ సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక అభివృధి వ్యూహాలతో సామాజిక న్యాయం సాధన దిశగా కృషి చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభీవృద్ధి కొనసాగింపు వైపు మొగ్గుచూపేలా సామాజిక న్యాయం ఉండాలి. మెరుగైన రీతిలో సామాజికన్యాయం శాంతి సౌభాగ్యాలతో అభివృద్ధి జరగాలి. సామాజిక న్యాయం వల్ల గుణాత్మక పరిమాణాత్మక' ప్రయోజనాలు చేకూరుతాయి. సామాజిక న్యాయం ఆర్థిక వ్యవస్థలో చోదకశక్తిగా పనిచేసి ఆర్థికాభివృద్ధిని ద్విగుణీకతం చేయాలి. ప్రపంచీకరణతో ఆర్థికవ్యవస్థలో అనేక సంక్షోభలు తలెత్తాయి.. పాక్షిక నిరుద్యోగం ప్రచన్న నిరుద్యోగిత అల్పనిరుద్యోగిత ఆదాయాల్లోకోతలు అసమానతలు ఏర్పడ్డాయి. సామాజిక ఆర్థిక అసమానతలు వివిధ రూపాల్లో పెరిగాయి. సుమారు నాలుగుకోట్ల యువతకు స్త్రీలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు. కరోనా మహమ్మారికి ఆర్థికవ్యవస్థ కుదేలై పరిశ్రమలు మూతపడ్డాయని అనేక అధ్యయనాల్లో వెల్లడైంది.

**యువత ఆత్మహత్యలు**

యువతకు పనిలేకపోవడవల్ల తీవ్రనిరాశనిస్పృహల్లో కొట్టుమిట్టాడుతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేషనల్‌క్రైం .బ్యూరోఅంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో2019లో 7675ఆత్మహత్య చేసుకోగా2021నాటికి ఈసంఖ్య 8058కిపెరిగింది. ఉపాధిలేకఉన్నఉపాధికోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యువశక్తి నిర్వీర్యమైమార్కెట్లోఉత్పాదక వనరుల కొరతఏర్పడి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత తగ్గి జాతీయఉత్పత్తి ఆదాయతగ్గే ప్రమాదంవుంది. దేశంలో నిరుద్యోగంతో పాటు బాలకార్మికవ్యవస్థ పెరిగిపోతుంది. బాలలచేత బిక్షాటన వెట్టిచాకిరీ బలవంతపు శ్రమదోపిడి పెరిగింది. ప్రజలకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లి అల్పకొనుగోలుశక్తితో కొట్టుమిట్టాడుతున్నారు. శాశ్వతఉపాధిఅవకాశాలు కరువైనాయి. జనాభాలో అత్యధిక శాతం మందికి సరిపడే సామాజిక భద్రతలేదు. సగానికిపైగా జనాభా అనేక రూపాల్లో వివక్షతకు గురిఅవుతున్నారు. ఆర్థికవ్యవస్థలో జరిగినఅసమానవృద్ధి ఉపాధిరహిత వృద్ధిస్త్రీలుపురుషుల మధ్యవేతన అసమానతలను తగ్గించలేక పోయింది. యాంత్రికీకరణ( మెకనైజెషన్) పెరటంవల్లఉపాధిఅవకాశాలు తగ్గాయి శాశ్వత ఉద్యోగాల స్థానములో ఔట్ సోర్సింగ్గ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పెరిగి పోతున్నారు . ధరలు పెరిగిన స్థాయిలో వేతనాలు పెరగడం లేదు. దరల పెరుగుదల సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపడంవల్ల వారి కొనుగోలు శక్తిక్షీణిస్తుంది. అల్పపౌష్ఠికాహారం. అనారోగ్యం ఆకలి నిరుద్యోగంతో పాటు కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయి. సామాజిక నాయ్యం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెటో కెటాయించిన నిధులు పూర్తస్థాయిలో సద్వినియోగమయ్యేట్లు చర్యలు తీసుకోవాలి.

**నిర్బంధ విద్య చట్టం అమలు**

మనదేశంలో,14సం"రాలపిల్లలకునిర్బంధఉచితవిద్యచట్టాన్నిఅమలుచెయ్యాలి. మహిళా యువజనదళిత మైనారిటీ వర్గాల సంక్షేమం కోసంప్రవేశపెట్టిన చట్టాలు చుట్టబండలైనాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల్లోచట్టాలను అమలు చేయాలన్న చిత్తశుద్దిలోపించింది. నిర్బంధఉచిత విద్యఅందిస్తే బాలకార్మిక. వ్యవస్థ నిర్మూలి ంపబడి సామాజికనాయ్యంజరుగుతుంది .ఈదిశగా ఆశించిన మేరకు చర్యలులేవు. దేశములోని యూనివర్సిటీల్లో విద్యాసంస్థల్లో అరాచకశక్తుల స్వైరవిహారం ఘర్షణలు అలజడులు దాడులు నిత్యకృత్యమైనాయి .దేశములో2014 లోదళితుల మీదదాదాపు 43వేలదాడులు జరిగాయి. దళితబహుజనుల సామాజిక ఆర్థికపరిస్థితులుహీనంగాఉన్నాయి. భారతదేశంలోరాజ్యాంగంమార్చాలన్న వాదనలు విన బడుతున్నాయి. కానీ ఇదిసరి కాదు. సవరణలు ఇప్పటికే జరిగాయి. రాజ్యాంగం మార్చాలనడం మూర్ఖత్వం. అసలుప్రభుత్వాలు రాజ్యాంగబద్దంగా పాలిస్తే భారతదేశం ఇప్పటికే ప్రపంచ స్థాయి అభివృద్ధిలో ప్రథమస్థానంలోఉండేది. ప్రస్తుతం రాజ్యాంగం ప్రమాదంలో వుంది. అసమానవేతనాల వ్యవస్థ అమలులో వుండడంశ్రమ దోపిడిశ్రమకు తగినప్రతిఫలం లేకపోవడం వల్లతీవ్ర అసమానతలు రాజ్యమేలుతున్నయి .వ్యవసాయరంగం అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు స్థిరఆదాయాలు లేనిస్థితి .నెలకొన్నది.

**సాధికారిత సామాజిక న్యాయం**

సామాన్యుని సాధికారిత' యువజన సాధికారిత'మహిళలపట్ల గౌరవం మహిళా సాధికారిత మహిళా కార్మికులు హక్కుల రక్షణ వారి సమస్యల పరిష్కారానికి కృషియ్యాలి. సామాజిక అంతరాలు తగ్గించడం కొనుగోలుక్తినిపెంచడం .చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు మహిళలు యువత ముందుకు రావాలిలి చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన నిర్వహణతో యువతకు మహిళలకు సముచితమైనఉపాధినికల్పించడం .సామాజికసంప్రదింపులసంస్కృతి నెలకొల్పేందుకు న్యాయమైన సమ తుల్యమైన విధానాలను రూపొందించాలి .సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా జరిగేపోరాటాలను ఉధృతం చేయాలి. ప్రపంచీకరణతో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ఉపాధి అవకాశాలను కల్పించాలి. సమాన పనికి సమానవేతనంలి అభివృద్ధిలో అందరికీ సమాన అవకాశాలు కోరుకునే అభ్యుదయ ప్రగతి.శీల శక్తులు ఏకం కావాలి .భావ ప్రకటన స్వేచ్ఛ వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యం పరిరక్షింపబడాలి .మతసామరస్యం సామాజిక సమత సామాజిక సంక్షేమం సాంఘిక ఆర్థిక పంపిణీద్వారా సమాజములో పౌరులందరికీగౌరవప్రదమైన జీవన ప్రమాణాలతోకూడుకున్నమెరుగైన జీవితాన్ని అందించాలి. వనరుల సామాజికికరణ జరగాలి. సుస్థిరఆర్థిక వ్యవస్థ.. శీఘ్ర తర ఆర్థికావృద్ధి జరగాలి. పటిష్ఠమైనసామాజిక భద్రతపాలనా పరమైన బరోసా ప్రభుత్వాలు కలిపించాలి. డిజిటల్ అదునాతన సాంకేతికతను యువతకు అందించాలిలి. పౌరులందరికీ విద్య' వైద్యం కూడు గూడు గుడ్డ (రోటి కపడా 'మకాన్) మౌలిక వసతులు కల్పించాలి. అభివృధి తో పాటు ఉపాధి అవకాశాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. ఆదాయ సృష్టిజరగాలి. యువత ఉద్యమిత్వ నైపుణ్యాభివృద్ధి యువతలో "ఉద్యమిత్వ నైపుణ్యాభివృద్ధికి''ప్రభుత్వాలుపెద పీటవెయ్యాలి. ఆత్మనిర్బరతతోయువత పారిశ్రామిక వాణిజ్య వ్యాపార సేవారంగాలలో పురోగమించాలి. రాజ్యాంగంలో నిరక్షణలు" అందరికీ అం.దించాలి. అందరికీ సామాజిక న్యాయంఅందించే కృషి జరిగినపుడు మాత్రమే ఆర్థికవ్యవస్థలో సంతులిత సమానాభివృద్ధి సాధ్యమై రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయం లక్ష్యం నెర వేరుతుంది. ఆదిశగా ప్రభుత్వాలు కృషిచేస్తాయని ఆశిద్దాం.

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక**
**9440245771**

## 'దర్శి'ని

ప్రేమ రెండు అక్షరాలు
రెండు మనసులు
ఇద్దరు మనుషులు
అదొక కులం ఇదొక కులం
కలిసారుజి
కథ ఒడిసి పోలే!

కులం బుసలు కొట్టింది
పితృస్వామ్యం జడలు విప్పింది
అన్న ప్రేమ
చెల్లెలి వివస్త్ర దాకా
మధ్యలో కత్తిపోట్లు!
కట్టివేత తాళ్ళతో!

వివస్త్రను గావిస్తున్నా
పెగలని గొంతులు
బిగుసుకోని పిడికిళ్లు
కారణం ఆమె
నిచ్చెన మెట్లలో చివరి మెట్టు!
కేసు వుండదు
ఆమెకి పరువు వుండదు
ఆమెకి ఆత్మాభిమానం వుండకూడదు
ఆమె ఓ పరీక్షా నాళికలో భాస్వరం
లోలోనే మండాలి!
బైట పడితే రాజ్యం ఆమెది కాదు,
వెల కట్టే రాజ్యం సిద్ధం!
పశ్చిమం లేదు ఉత్తరం లేదు
ఈశాన్యం లేదుదక్షిణం లేదు
ఎక్కడైనా ఆమె కిందే!
కిమ్మనకుండా వుండాల్సిందే
రాజ్యం ఆమెదయ్యే దాకా!


**– గిరి ప్రసాద్ చెలమల్లు**

## బిసి సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం: యండి అఫ్సర్




విజయవాడ: ఉమ్మడి కృష్ణా జిల్లానిడమానూరు శివారు క్యాంప్ సైట్ లో బిసి సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది.మీటింగ్ ఆవరణలో వివిధ చేతి వృత్తుల ప్రదర్శన.కుల వృత్తులను ఆసక్తిగా తిలకించి వారు పడుతున్న కష్టాల గురించి అడిగి తెలుసుకున్న నారా లోకేష్. వాటిలో కొండపల్లి కొయ్య బొమ్మలు సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని హస్తకళ కారులకు అభయహత్యం ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ హస్తకళ మరియు వ్యాపార అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా తోడు ఉంటానని నారా లోకేష్ బాబు హామీ ఇచ్చారు.రజక, నూర్ బాషా - దూదేకుల, కుమ్మరి, నాయి బ్రాహ్మణ, ఎం. బి. సి, మహేంద్ర, యాదవ, మత్స్యకార, ముదిరాజ్, వడ్డెర, విశ్వ బ్రాహ్మణ, సగర, కలంకారీ, చేనేత కుల వృత్తుల ప్రదర్శన చూసి వృత్తుల్లో ఎదుర్కుంటున్న సమస్యల గురించి తెలుసుకోని ప్రతి స్టాల్ దగ్గర ఆగి వారు ఎదుర్కుంటున్న సమస్యలు, టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చెయ్యాల్సిన సంక్షేమ కార్యక్రమాల గురించి కులవృత్తి దారుల అభిప్రాయాలు తెలుసుకున్నరు.

## అంధకారంలో కార్వేటినగరం



చిత్తూరు (ప్రజా పాలన )ఆగస్టు21 మండలంలో విద్యుత్ కోతతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ఈ విషయమై విద్యుత్ అధికారులతో సంప్రదించగా ఫోన్ ఎవరు తీయడం లేదు



పగల్లో కుక్కలు బెడద రాత్రి నందు విద్యుత్తు లేని కారణంగా దోమల బెడద ఇబ్బంది పడుతున్నారు డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఈ విషయమై స్పందించి తగు చర్యలు తీసుకొని విద్యుత్ సక్రమంగా మండల ప్రజలకు అందించాలని ప్రజల వేడుకుంటున్నారు.

## ఎంపీడీవో చెన్నారావు ను సస్పెండ్ చేయాలి

### ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు

వత్సవాయి ఆగస్ట్ 21 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని పెద్ద మోదుగు పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మండల పరిషత్ అధికారి శ్రీ చెన్న రావు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటం పై ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘం నాయకు లు ఎస్. శ్రీనివాసరావు కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాసరావు తెలిపా రుఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని పెద్ద మో దుగు పల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల పో లింగ్ సందర్భంగా మండల పరిషత్ అధికారి చెన్నా రావు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాలని తెలిపారు మండల పరిషత్ అధికారి చెన్నారావుకి నే రుగా సంబంధం లేకపోయినా వారు వ్యవహరించిన తీరు ఓటర్లతో పాటు పాత్రికేయులు కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మీడియా పట్ల తీవ్ర అసహనంఅవమానకరంగా ప్రవర్తించడం జరిగిందని ఎన్నికలకు నేనే బాస్ నాదే రూల్.నేను చెప్పిందే వినా లి అనే రీతిలో ప్రవర్తించారు ఎన్నికల ప్రాంతం నుండి ఎంపీడీవో అనుకూలమైన వ్యక్తులు నేరుగా సమాచా రాన్ని పొందటంలోని వారి నిర్లక్ష్యానికి అర్థం పడుతుం దని అన్నారు. ఎన్నికల నిబంధనలను పాటించని చె న్నారావు పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకో వాలని కోరారుఎన్నికల నిబంధనలు పాటించకుండా మీడియా ప్రతినిధుల పట్ల అవమానకరంగా ప్రవర్తించిన ఎంపీడీవో చెన్నారావు ను సస్పెండ్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు ముత్యాల సైదేశ్వర రావు. కట్టా గురవయ్య. ఐజే కోటయ్య. బుర్రి వెంకట్ లు డిమాండ్ చేశారు.

## ఈ నెల 26వ తేదీన మాచర్లలో స్కిల్ డెవలప్మెంట్ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా.

పల్నాడు జిల్లా. మాచర్ల. ఆగస్టు 21 ప్రజా పా లన ప్రతినిధి)ఈనెల 26వ తేదీన మాచర్లలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు తెలిపారు. సోమవారం ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మరియు మెజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26 తేదీన చక్రధర్ డిగ్రీ కాలేజ్ 9 వ వార్డు మాచర్లలో పల్నాడు లో మెగా జాబు మేళా డ్రైవింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేఘా జాబ్ డ్రైవర్ కు మాచర్ల నియోజకవర్గం పరిసర ప్రాంత యువతీ యువకులందరూ హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని తెలిపారు. ఈ జాబు మేళకు సుమారు 15 కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు మాస్టర్ మైండ్, అపెక్స్, సొల్యూషన్ స్కిల్ డెవలప్మెంట్ స్కిల్ క్రాస్ పలు రకాల కంపెనీలు హాజరవుతాయని తెలిపారు. అభ్యర్థి విద్యార్ధన బట్టి పదివేల నుండి 35 వేల రూపాయల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఈ జాబు డ్రైవ్ టు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ బీటెక్ డిప్లమా ఫారంసీ మరియు పీజీ విభాగం వరకు విద్యార్థ విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు వయసు 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసుగల నిరుద్యోగ యువత యువకులకు అవకాశం కలదని తెలిపారు ఎంట్రీకి వచ్చే విద్యార్థులు బయోడేటా ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్ ఆధార్ పాస్పోర్ట్ ఫోటోలు తీసుకుని నేరుగా ఇంటికి హాజరు కావాలని కోరారు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు .వివరాలకు ఆర్ కిరణ్ నాయక్ 9842747682, శ్రీకాంత్ 9492158153, నానికా నాయక్ 9010 585360, ఖాదర్ బాషా 944 09 88148 సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నటువంటి యువత యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్టర్ చేయించుకోవచ్చు అని తెలిపారు.

## దిశ యాప్ మరియు న్యాయ సహాయం

### ర్యాగింగ్‌ను అంతం చేయడానికి శక్తివంతమైన కలయిక





స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన : ఆంధ్రా లయోలా కళాశాలలో సోమవారం ర్యాగింగ్‌ను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాగింగ్ కేసుల కోసం ప్రత్యేకంగా కోర్టులు ఎలా పనిచేస్తాయో మరియు ర్యాగింగ్‌ను అరికట్టడానికి రాజ్యాంగంలో ఏర్పాటు చేయబడిన చట్టాలను మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆర్.శాంతి శ్రీ వివరించారు. అవసరమైనప్పుడు కేసు ఎలా పెట్టాలి అనే విషయాలను విద్యార్థినీ విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ర్యాగింగ్ రాగ్స్ స్టూడెంట్స్ లైఫ్ అని తెలియజేస్తూ, క్యాంపస్‌లో సాంఘిక జీవితాన్ని గడపడానికి మంచి ప్రవర్తనను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ర్యాగింగ్‌కు సంబంధించిన న్యాయపరమైన అంశాలకు సంబంధించిన సందేహాలను కూడా ఆమె నివృత్తి చేశారు.పానెల్ న్యాయవాది పి.రాము న్యాయ సహాయ సేవలను మరియు ప్రతి ఒక్కరి జీవితంలో దిశ యాప్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దాదాపు 200 మంది డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.న్యాయ సేవలపై తమకు అందిన సమాచారానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు మరియు ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో తప్పనిసరిగా మంచి మార్పును తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్. శాంతి శ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జిని రెవ.రాజు, వైస్ ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్, డాక్టర్.యల్.శుభ, ఆంధ్రా లయోలా స్టూడెంట్ కార్యకలాపాల డీన్, పి. రాము, ప్యానెల్ లాయర్ మరియు ఇతర న్యాయ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోజా చలసాని, పారా లీగల్ వాలంటీర్ మరియు ఇతర న్యాయశాఖ సభ్యులు ,రెవరెండ్ ఫాదర్ కిరణ్ కుమార్, యస్ జె వైస్ ప్రిన్సిపాల్ రెండవ సంవత్సరం యుజి, ఇంటర్మీడియట్ ఎస్‌జే వైస్ ప్రిన్సిపాల్ రాజు, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ ఎల్.శుభ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల కు ఆరోగ్యరీత్యా డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నరైతు





నెల్లూరు : చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజక వర్గం, కార్వేటినగరం మండలం లోని సుద్దుగుంట గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ పండించిన రైతు రమేష్.కార్వేటినగరం మండలంలోని సుద్దగుంట గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ ను సాగు చేసి మండలంలోని రైతులతో శభాష్ అనిపించుకుంటూ వినియోగదారులకు సరసమైన ధరల్లో సరఫరా చేస్తూ ఆదర్శంగా నిలిచాడు. చిత్తూరు జిల్లా మామిడి పంటకు ప్రసిద్ధి అయితే మామిడిపంట అనుకున్న రీతిలో రైతులకు లాభాలు చేకూర్చకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని , మామిడి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం ఆదుకోకపోవడంతో ఫ్యాక్టరీ యజమానులు సిండికేట్ అయ్యి తక్కువ ధరలకు కొనుగోలు చేసి మామిడి రైతు రైతుకు తీవ్రంగా నష్టపరుస్తున్నారని , అందుకు కారణంగా తాను వినూత్నంగా ఇతర పంటలపై దృష్టి సారించి లాభసాటి పంటను వేయాలని నిశ్చయించుకుని ఉన్న అర ఎకరంలో డ్రాగన్ ఫ్రూట్ వేశానని తెలిపారు. ఈ డ్రాగన్ ఫ్రూట్ పంట ద్వారా లాభసాటిగా ఉన్నదని సుధూర ప్రాంతాల నుంచి సైతం వచ్చి కోరిన పండ్లను కోసుకొని కిలో వంద రూపాయలకే తీసుకు వెళ్తున్నట్లు, ఏ రేతుకైనా సాగు చేసుకోవడానికి మొక్కలను ఇవ్వడంతోపాటు ఎలా సాగు చేసుకోవాలో సలహాలు ఇవ్వగలమని వివరాల కోసం 9701207070 నెంబర్ కు ఫోన్ చేయాలని రైతు తెలిపారు.

## వాగ్దానాలను నెరవేర్చ డమే "సు పరిపాలన": కొమ్మినేని శ్రీనివాసరావు



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి : ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చ డమే "సు పరిపాలన" అని ఆంధ్ర ప్రదేశ్ సి. ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి పరిపాలన ఆ దిశ లోనే కొనసాగుతోందన్నారు.విశాఖపట్నం జిల్లా పరిషద్ సమావేశ మందిరంలో "సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్ రూపాంతరం" అంశంపై అవర్ స్టేట్ అవర్ లీడర్, వై.ఎన్.ఆర్ ఇంటలెక్చ్యువల్ ఫోరం ఆధ్వర్యం లో సోమవారం ఏర్పాటచేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిపాలనను ప్రజల గడప వరకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డికి చెందుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల సంస్థలు ఏర్పాటు చేసి రైతుల, ప్రజల అవసరాలను అప్పటికప్పుడు తీర్చగలగడం సుపరిపాలనా కాదా అనేది ప్రజలు తేల్చుకోవాలని ఆయన అన్నారు. అభివృద్ధి నిర్వచనానికి ఉదాహరణగా పులివెందుల నిలుస్తుందని ఇటీవల తమ పర్యటన లో తెల్సుకున్నామని, 14 యేళ్ల ముఖ్యమంత్రి గా పనిచేసిన వ్యక్తి నియోజకవర్గం లో ఈ స్థాయి అభివృద్ధి కనిపించదని ఆయన అన్నారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజలకు కనిపించకుండా చేసే ప్రయత్నాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ ప్రయత్నాలకు కొన్ని వర్గాల మీడియా వంతపాడడం విచారకరమన్నారు.నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొ. బాలమోహన దాస్ మాట్లాడుతూ 10 అంశాలతోకూడిన గుడ్ గవర్నెన్స్ ఇండెక్స్ 2019 లో ఏర్పాటు చేశారన్నారు. దీనిలో మనరాష్ట్రం 7 వ స్థానంలో వుందనిఅన్నారు. ప్రభుత్వ విధానం, "అధికార వికేంద్రీకరణ" ప్రకారం రాయలసీమ ప్రజలకు, ఉత్తరాంధ్ర ప్రజలకు దూరాభారం కాకుండా వుండేందుకు వీలుగా కొన్ని సూచనలు ఆయన చేశారు. విశాఖలో పరిపాలన రాజధానిగా చేసినా, మినీ సెక్రెటేరియట్ ను అమరావతి లో పెట్టడం ద్వారా రాయలసీమ వాసులకు సెక్రెటేరియట్ దూరమవుతుందన్న ఆందోళనకు సర్దుబాటు చేయవచ్చు అని ఆయన అన్నారు. అదేవిధంగా కర్నూలులో హైకోర్టు పెట్టినా, హైకోర్టు బెంచిని అమరావతిలో పెట్టడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు హైకోర్టు దూరమవుతుందన్న ఆలోచనను నివారించగలిగే అవకాశం వుంటుందన్నారు. ఆ విధంగా, అమరావతి లో శాసన రాజధాని తో పాటు, మినీ సెక్రెటేరియట్, హైకోర్టు బెంచి యేర్పాటు కావడం ద్వారా అక్కడి రైతులకు న్యాయం చేసినట్లవుతుందని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ, వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేరువైందని, అన్ని వ్యాధులను ఈ పథకంలోకి తేవాలని ఆయన సూచించారు. రాజకీయ నాయకులను, పలుకుబడి వున్న పెత్తందారులను వారి అవసరాలకు ప్రజలు ఆశ్రయించని సమాజాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి మన ముందుకు తెచ్చారని పల్లె దుర్గారావు అన్నారు. అంతకు మించిన సువరిపాలన ఏముంటుందని ఆయన ప్రశ్నించారు.ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రొ. వెంకట్రావు, ఎ.పి. యాంటీ డ్రగ్ కన్వీనర్ బేతా సురేష్, ఇన్నవేషన్ సొసైటీ జాయింట్ డైరక్టర్ లావణ్య, ఎం పాల్ భాస్కర్‌లు ప్రసంగించారు. సదస్సుకు అవర్ స్టేట్, అవర్ లీడర్, వై.ఎస్. ఆర్ ఇంటలెక్చ్యువల్ ఫోరం ఛైర్మన్ జి. శాంతమూర్తి అధ్యక్షత వహించారు.

## పాకాలలో సైనిక్ విశ్రాంతి భవనంకు భూమి పూజ చేసిన తూడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

పాకాల ఆగస్టు 21 (ప్రజాపాలన న్యూస్) తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలంలో దేశ రక్షణలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి.. ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా జీవించేందుకు భారత సైన్యం కృషి చేస్తోందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కొనియాడారు. అటువంటి సైనికులను గౌరవించుకోవాలని తుడా ఆధ్వర్యంలో రూ.30 లక్షల నిధులతో సైనిక విశ్రాంతి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. సోమవారం పాకాల మండలం ఇరంగారి పల్లి పంచాయతీ పరిధి ముద్దల పల్లి వెళ్ళే మార్గంలోని ఐటిఐ కాలేజ్ వద్ద 15 సెంట్ల స్థలంలో సైనిక్ విశ్రాంతి భవన నిర్మాణానికి మోహిత్ రెడ్డి భూమి పూజ చేశారు. పునాది రాయి వేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి లక్ష్మీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. పాకాల మండలంలో ఎక్కువ మంది భారత సైన్యంలో పనిచేశారన్నారు. ఇంకా పనిచేస్తున్న వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉందన్నారు. రిటైర్డ్ అనంతరం నిర్మించబోయే సైనిక్ విశ్రాంతి భవనం వారికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో విశ్రాంతి భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. ఈ నిర్మాణంలో 300 నుంచి 500 మంది సామర్థ్యంతో కూడిన మీటింగ్ హాలు, రెండు గదులు, మరుగుదొడ్లు ఉంటాయన్నారు. నిర్దిష్ట సమయంలో భవన నిర్మాణం పూర్తి చేయాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులు, వారి ధైర్య సాహసాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనన్నారు. ముఖ్యంగా గడ్డ కట్టే చలి ప్రాంతాలైన మంచు కొండల్లో, ఏడారులు, లోయల్లో నిద్రాహారాలు మాని భద్రత కల్పిస్తున్న మన సైనికులు, మన రక్షణ బలం గురించి తెలుసుకుంటే గర్వంగా ఉందన్నారు. వారికి సెల్యూట్ ద్వారా అభివాదం చేశారు. అంతకుముందు మాజీ సైనిక ఉద్యోగులు మోహిత్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించారు. దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాకాల మండలం మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ లోకనాథ రెడ్డి మాట్లాడుతూ.. వార్ మెమోరియల్ ను అందంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. దేశం పట్ల గౌరవం కలిగిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విశ్రాంత సైనిక ఉద్యోగుల కోసం భవన నిర్మాణానికి పూనుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,



మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడు, పాకాల మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మొగరాల హరిప్రసాద్ రెడ్డి, నంగా కపిలేశ్వర్ రెడ్డి, వి భాస్కర్ నాయుడు, గుండ్లూరు సురేష్, ఇతర నాయకులు మునీర్, భక్త భూపాల్ చౌదరి, ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ కస్తూరి, మాజీ సర్పంచ్ నాగరాజ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన జొన్నలగడ్డ విజయ్ కుమార్



పల్నాడు జిల్లా .సత్తెనపల్లి. ఆగస్టు 21 (ప్రజా పాలన ప్రతినిధి.) అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ). పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పరామర్శించారు. సోమవారం పల్నాడు జిల్లా లిసత్తెనపల్లి పట్టణంలో 8, 9 వార్డుల్లోలి ఆయన పర్యటించారు. సీయోను లూథరన్ చర్చి పీసీసీ సభ్యులు, డెలిగేట్ గొట్టిముక్కల కిరణ్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం కాలిపై పడి నడుము తొంటి భాగం పక్కకు జరిగింది. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపద్యంలో మధ్యాహ్నం ఆయన వారింటికెళ్లి యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న చిరు వ్యాపారి బాలకోటయ్యను కలసి ధైర్యం చెప్పారు. ఇటీవల ఇంట్లో కాలుజారి పడి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు కూచిపూడి అనిరాజ్ గృహానికి ఆయన వెళ్లి పరామర్శించారు. అధైర్య పడవద్దు ఓ సోదరుడిగా తాను వచ్చాను అవసరమైతే ఫోన్ చేయండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ంటానని వారికి ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్ పద్మారావు, వెంకట్, రాజా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ కాలేజ్ రోడ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గర్ల్స్ విద్యార్థులకు రక్షణ కల్పించాలి







ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : డి యస్ యఫ్ ఆధ్వర్యములో సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. డి యస్ యఫ్ జిల్లా అధ్యక్షులు రాజు జిల్లా ఉపాధ్యక్షులు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ... గర్ల్స్ కళాశాల బయట రహదారిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అలాగే గర్ల్స్ కాలేజ్ విద్యార్థులు కాలేజ్ నుండి ఇంటికి లేదా హాస్టల్ కు వెళ్ళాలి అంటే బయపడుతున్నారు గర్ల్స్ కళాశాల బయట కొంత మంది తాగుబోతులు అమ్మాయిలను ర్యాగింగ్ చేస్తున్నారు. మరియు మహిళా విద్యార్థుల వెంటపడి వాళ్ళను వ్యక్తిగతంగా మాట్లాడడం జరుగుతుంది ఇబ్బంది పెడుతున్నారు. విద్యార్థులు పల్లెటూరు నుండి పట్టణానికి వచ్చి హాస్టల్ లో ఉండి చదువుకుంటున్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వాన్ని నమ్మి అమ్మయిలను హాస్టల్ చేర్పించి కాలేజీ చదివిస్తున్నారు ప్రభుత్వం మేల్కొని అమ్మయిలకు రక్షణ కల్పించాలని అలాగే ఈ సమస్య రోజు రోజుకు ఎక్కువ అవుతుంది వీలైనంత త్వరగా ప్రభుత్వం రక్షణ కల్పించకపోతే ఆగయిత్యాలు జరిగే అవకాశం ఉంది సబ్ కలెక్టర్ గల్స్ కాలేజ్ ఉండే ప్రదేశాన్ని సందర్శించి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలని లేని యడల డి యస్ యఫ్ ఆధ్వర్యములో డివిజన్ వ్యాప్తంగా ఆందోళనలకు పిలునిచ్చి సమస్యను పరిష్కరించేవరకు పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను... ఈ కార్యక్రమంలో లతా అశ్విని సుమ మేఘన సువర్ణ అంకిత తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం



చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంకార్వేటి నగరం (ప్రజా పాలన) ఆగస్టు 21: కార్వేటి నగరం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దినకర ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక స్కంద పుష్కరనీ వద్ద కాంగ్రెస్ పార్టీ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు అడ్వకేట్ మనికృష్ణ , కిసాన్ సెల్ స్పోక్స్ పర్సన్ బండ్ల సుబ్బారాయులు , విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి చేయలేక ప్రభుత్వాలు చేతులెత్తేసి ప్రైవేటీకరణ చేస్తున్నయి. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగింది .అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాయ్ , తారా సింగ్, గౌతమ్, ప్రిన్స్ , పాలసముద్రం మండల ప్రెసిడెంట్ పుష్ప రాజ్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు ..

### పాత సామాగ్రికి కొత్త సామాగ్రి అంటూ దళితులను దగా



చిత్తూరుజిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం: కార్వేటి నగర్ మండలం(ప్రజాపాలన) ఆగస్టు 21 ఆర్ కె వి బి పేట పంచాయతీలో పాత సామాగ్రికి కొత్త సామాగ్రి ఇస్తానంటూ మాయమాట లు చెప్పి మోసగించిన వైనం గత రెండు వారాల క్రితం ఇందిరా కాలనీలో జరిగినది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామ మహిళలు న్యాయం చేయాలంటూ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. సుమారు లక్ష రూపాయలు విలువచేసే ఇత్తడి రాగి బిందెలు ఇతర సామాగ్రిలను కాజేసాడని బాధితులు ఫిర్యాదు చేశారు.

## పల్నాడు జిల్లాలో ఇద్దరు నూతన సీఐలకు పోస్టింగ్

### అభినందించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 21 (ప్రజా పాలన ప్రతినిధి.) : గౌరవ రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు కొద్ది రోజుల క్రితం అర్హత కలిగిన కొంత మంది ఎస్సైలు, సీఐలుగా ఉద్యోగోన్నతి పొందిన గుంటూరు రేంజ్ పరిధిలో ఎస్సై స్థాయి నుండి 13 మంది సీఐలుగా ఉద్యోగోన్నతి పొందటం జరిగినది. ఈ 13 మంది సీఐలను గుంటూరు రేంజ్ పరిధిలోని వివిధ జిల్లాలకు కేటాయిస్తూ,వారికి ఆ జిల్లాల్లో పోస్టింగులు ఇస్తూ గౌరవ గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఆ ఉత్తర్వుల ప్రకారం నూతన సీఐలుగా ఉద్యోగోన్నతి పొందిన భాస్కర్ మరియు వెంకటేశ్వర రావు లు పల్నాడు జిల్లాకు కేటాయించబడి, A.భాస్కర్ జిల్లా CCS విభాగ సీఐగా మరియు వెంకటేశ్వర రావు జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ విభాగానికి సీఐగా నియమితులైనారు. ఈ సంధర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేయడం జరిగినది.ఎస్సైల నుండి సీఐలుగా ఉద్యోగోన్నతి పొందటం ఎంతో సంతోకరమైన విషయం అని,సమాజంలో పోలీస్ ప్రతిష్ట మరింతగా ఇనుమడించే విధంగా ప్రజలకు సేవలందించాలని,ఇరువురికి నా హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాను అని ఈ సందర్భంగా ఎస్పి తెలిపారు.సీఐ భాస్కర్ గతంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగం నందు ఎస్సైగా మరియు సీఐ వెంకటేశ్వరరావు నరసరావుపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహించారు.



### నాడు నేడు పనులను పరిశీలించిన:ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠ శాల నందు నాడు నేడు ఫేజ్ టూ లో భాగంగా 5 అ దనపు తరగతి గదులకు గాను 60 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న పనులను పరిశీలించిన ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించా రుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యతన ఇస్తున్నారని అన్నారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడం జరుగు తుందని తెలిపారు. 60 లక్షల రూపాయలతో 5 అద నపు తరగతి గదులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపా రు. అంతేకాకుండా చుట్టూ ప్రహరీ గోడ కూడా ఏర్పా టు చేయడం జరుగుతుందని అన్నారు.

# నరసరావుపేట రెడ్డి నగర్ కు చెందిన వెన్నా రాజసింహారెడ్డి డీఎస్పీగా ఎన్నిక



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 21( ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల వెలువరించిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో నరసరావుపేట పట్టణంలోని రెడ్డి నగర్ చెందిన వెన్న రాజసింహారెడ్డి డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా ఎంపికయ్యారు స్థానిక రెడ్డి నగరకు చెందిన వెన్నా రాజసింహారెడ్డి పదో తరగతి గుంటూరులోని రవీంద్ర భారతి స్కూలు నందు ఇంటర్మీడియట్ విజయవాడ నారాయణ కళాశాలలో పూర్తిచేసుకుని వైజాగ్ గాయత్రి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు శిక్షణ పొందారు ఇప్పటికే రెండవసారి సివిల్స్ మెయిన్స్ కి ప్రిపేర్ అవుతూ ఉన్న సమయంలో ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షలు రాశారు గతంలో గ్రూప్ వన్ పరీక్షల్లో ఇంటర్వ్యూ కి హాజరైనప్పటికీ ఉద్యోగాన్ని పొందలేకపోయారు తిరిగి రెండవసారి గ్రూప్ వన్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ ను కనపరిచి డిప్యూటీ సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ గా ఎంపికయ్యారు తండ్రి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలో పొలం పనులు చేస్తుంటారు, తల్లి మాధవి రావిపాడు ఎంపీటీసీ గా గెలుపొందారు, సాదాసీదా కుటుంబం నుండి ఉన్నత చదువును అభ్యసించి మంచి ఉద్యోగం సాధించిన రాజసింహారెడ్డిని పలువురు పట్టణ ప్రముఖులు బంధువులు అభినందించారు.

## స్పందన కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తాం: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 21 (ప్రజా పాలన ప్రతినిధి. )పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన లిజగన్నన్నకు చెబుదాంలి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ .సోమవారం స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు,పొలం,ఆర్థిక పరమైన మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. రొంపిచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన పొలంలో వేసిన నువ్వుల పంటను కోసి ఎండబెట్టి నూర్చుదామని వెళ్లే సమయానికి పొలంలో పంట లేనట్లు, ఎవరో తన పంటను ఎత్తుకెళ్లినట్టు, ఆరుగాలం శ్రమించి, పండించిన పంటను దొంగిలించిన వారిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని ఎస్పీ కి ఓ వ్యక్తి ఫిర్యాదు. క్రోసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ వ్యక్తి తాను బ్యాంకాక్ వెళదామని హైదరాబాద్కు చెందిన వెంకటేష్ అనే వ్యక్తికి phone pay ద్వారా 8 లక్షలు పంపించి ఫ్లైట్ టికెట్టు బుక్ చేసుకోగా, తీరా ఎయిర్పోర్ట్ వద్దకు వెళ్లి చూసేసరికి అవి ఫేక్ టికెట్లు అని తేలినాయని కావున సదరు వ్యక్తిపై చర్య తీసుకొని, తనకు న్యాయం చేయాలని ఎస్పీ గారికి ఓ వ్యక్తి ఫిర్యాదు. మాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ వ్యక్తికి ఒక గ్యాస్ కంపెనీ ఉందని, దానిలో పనిచేసే మేనేజర్ 30 లక్షలు తీసుకొని వెళ్ళిపోయారని, అడిగితే ఇవ్వడంలేదని కావున తనకు న్యాయం చేయాలని ఎస్పీ కి ఓ వ్యక్తి ఫిర్యాదు జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు. స్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు లినకరికల్లు మండలం, చల్లగుండ్ల గ్రామానికి చెందిన చెందిన శ్రీనివాస రావు - వాణి అన్నపూర్ణ రైస్ ట్రేడర్స్ వారు ఈ ఉచిత అన్నదాన కార్ర్యమానికి సహాయం అందించారులి .ఆర్గనైజర్లు బచ్చు వెంకట సత్యనారాయణ , పాల్వది. మధుసూదన్ రావు మరియు చిన్ని వెంకట శ్రీనివాస్ రావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి( అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర , ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్ ,డీఎస్పీలు కె.వి మహేష్ , పల్లపు రాజు , %దీ%.ఆదినారాయణ , రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## క్రైస్తవులు ఐక్యతను పెంపొందించుకోవాలి: డాక్టర్ ముల్లర్



విజయవాడ ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి నగరం లోనిఎనికెపాడులోని హొసన్నా టెంపుల్ ప్రార్థనా మం దిరంనందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ విజయవాడ నగర సర్వసభ్య సమావేశము ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షు లు హానోకు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ మాట్లా డుతూ ప్రతి క్రైస్తవుడు బైబిల్ లోని మంచి సమర యుని వలె శ్రమల్లో కష్టాల్లో ఇబ్బందుల్లో ఉ న్న వారిని ఆదుకోవాలని,భారత రాజ్యాంగం అందించిన హక్కు లను పూర్తిగా వినియోగించుకోవాలనిక్రైస్తవుల మీద జరుగుతున్న దాడులను ప్రతిఘటించుటకు క్రైస్తవ సంఘాలన్నీ ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైం దని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యద ర్శి ఏలియా రాజుకోస్టల్ కోఆర్డినేటర్ పాల్ శంకర రె డ్డి,ఆఫీస్ సెక్రటరీ సుజాత గవర్నెన్స్ వింగ్ అధ్యక్షులు ప్రసాద్ విజయవాడ సిటీ అధ్యక్షులు ప్రసాద్, మట్ట ప్రభాత్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు వినతుల వెల్లువ



ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని.. నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు సమస్య లకు పరిష్కారం చూపాలని తిరుపతి కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతి కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన స్పందనకు 132 వినతులు, ఎస్పీ స్పందనకు 30 ఫిర్యాదులు వచ్చాయి.

## కేపిపాలెంలో తెదేపా మహాశక్తి కార్యక్రమం



మొగల్తూరు, ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మొగల్తూరు మండలం కేపీపాలెం నార్త్ గ్రామంలో సోమవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలిసి పాల్గొని గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మహానాడు మేనిఫెస్టోలో మహిళలకు ప్రకటించిన మహాశక్తి పథకంలోని అంశాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, బొక్కా ఏడుకొండలు, కడలి మోహనరావు, యాండ్ర గంగరాజు, గన్నాబత్తుల నాగేశ్వరరావు, బొక్కా పెద్దిరాజు, గుడాల సునీత, కొలచన పద్మ, తిరుమాని శశిదేవి, బస్వాని నాగమణి, షేక్ యూనిస్ బేగం, చల్లబోయిన కనకదుర్గ, షేక్ షకీల, షేక్ షర్మిల, బర్రె రామలక్ష్మి, లక్కు శ్రీనివాస్, కడలి నాగేశ్వరరావు, గుత్తుల రాధాకృష్ణ, పాల రాంబాబు, పంపన భగవాన్, కొల్లాటి బాలకృష్ణ, కొల్లాటి మూలాస్వామి, కొల్లాటి నాగేశ్వరరావు, పాల గోపాలకృష్ణ, డొల్ల రత్నరాజు, జక్కంశెట్టి ఏసుబాబు, కడలి శ్రీను, చెన్నవరపు పద్మాజీరావు, బొక్క పాల్ రాజ్, రేవు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

### తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 21 (ప్రజా పాలన ప్రతినిధి): మండల పరిధిలోని జొన్నగడ్డ గ్రామ వద్ద గల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం ఇనిస్ట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మరియు వ్యవస్థాపకత అభివృద్ధి సెల్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ ఎంటర్ ప్రెని యర్స్ డే అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ పి జయా కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయా కర్ మాట్లాడుతూ బ్యాంకులు అయర్ సంస్థలకు ఏ విధంగా ఆర్థిక సహాయం చేస్తుంది ఎలా ప్రోత్సహిస్తుంది తెలిసే విధంగా తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ కాలేజీ మేనేజ్మెంట్ విద్యార్థులను ఏ విధంగా పారిశ్రామిక వ్యక్తులుగా తయారు చేయటంలో ఎటువంటి పాత్ర నిర్వహిస్తుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు పిడిఆర్ మూర్తి, సిహెచ్ నాగేశ్వరరావు, డాక్టర్ జి అనిల్, కన్వీనర్ సతీష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంచాలు, గ్లాసులు పంపిణీ



నరసాపురం, ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ సినీ నటుడు, మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా 6వ రోజు సోమవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ పాఠశాల (మెయిన్) విద్యార్థులకు కంచాలు, గ్లాసులు, మిఠాయిలు, ఫ్రూటీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ చిరంజీవి యువసేన అధ్యక్షుడు చల్ల హేమ రఘురాం మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ మంగళవారం చిరంజీవి పుట్టినరోజు వేడుకలను భారీ ఎత్తున నిర్వహించనున్నామని కేక్ కటింగ్, బహుమతుల ప్రధానం, రక్తదాన శిబిరం తదితర కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పొలిశెట్టి సత్తిబాబు, చల్లా హేమ, కర్రా శ్రీను, చెన్నంచెట్టి నాగు, దివి సత్యన్, పొలిశెట్టి సాంబ, కర్నేని లక్ష్మీ నారాయణ, జడ్డు సత్తిబాబు, పోలిశెట్టి బాబీ, కర్రా సూరిబాబు, కర్రా సూర్యతేజ, కేసరి రంగబాబు, కోపల్లి నాని, రేకపాల్లి బలా, తోట శ్రీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక వైద్యానికి 50 వేలు అందించిన కొవ్వలి



నరసాపురం, ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి) : మొగల్తూరు మండలం కేపీపాలెం గ్రామానికి చెందిన నవ్య (1) మెదడు సంబంధిత వ్యాధితో విజయవాడ రెయిన్ బో ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందుకుంటుంది. బాలిక శస్త్రచికిత్స నిమిత్తం రూ 15 లక్షలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పినట్లు నవ్య తండ్రి బిరజా రమేశ్ తెలిపారు. దాతలు ఆర్థిక సాయం చేసి తన కూతురు నవ్యను కాపాడాలని ఆయన అభ్యర్థించారు. విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు నవ్య శస్త్రచికిత్స నిమిత్తం రూ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. భగవంతుని ఆశీస్సులతో నవ్య త్వరగా కోలుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఈ సందర్భంగా కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.

## స్వర్ణాంధ్ర విద్యార్థులకు ఉద్యోగాలు



నరసాపురం, ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 20 మంది బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. చెన్నైకి చెందిన కాన్సిటెంట్ గ్లోబల్ సొల్యూషన్స్ సంస్థ నందు ఉద్యోగాలకు 11 మంది ఎంపిక అవ్వగా వీరిలో ముగ్గురికి ఏడాదికి రూ 12 లక్షల చొప్పున, ఎనిమిది మందికి 8.5 లక్షలు చెప్పున వేతనం ఎవరున్నారు. ఆర్గ్ వేర్ టెక్నాలజీస్ సంస్థ నందు ఉద్యోగాలకు 8 మంది ఎంపిక కాగా ఏడాదికి ఎనిమిది లక్షల జీతం రానున్నది. బెంగళూరుకు చెందిన ఏయుఆర్ ఎమ్ సంస్థ నందు ఒక విద్యార్థి ఎంపిక కాగా ఇంటర్షిన్ప్ లో ఏడాదిపాటు నెలకు 35 వేలు చొప్పున ఇవ్వనున్నారు అనంతరం ఏడాదికి 10 నుండి 14 లక్షల జీతం రానున్నది ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను సోమవారం కళాశాలలో విద్యాసంస్థల చైర్మన్ కె.వి సత్యనారాయణ, ట్రెజరర్ కేవీ స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డాక్టర్ పి పండరీనాథ్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్లు బి మురళి, కె అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి).: వైఎస్ఆర్సిపి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సోమవారం తణుకులో కలుసుకున్నారు. తణుకులో జరుగుతున్న సేవాదళ్ సమావేశానికి హాజరైన మిధున్ రెడ్డిని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కలిసి ప్రస్తుతం భీమవరం నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. పెండింగ్ లో ఉన్న పనులకు సంబంధించి వెంటనే నిధులు మంజూరు చేయించాలని ఆయన మిథున్ రెడ్డిని కోరారు.

# మానవ హక్కుల ప్రధాత అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవటం సిగ్గుచేటు..

### డా. గోదా జాన్ పాల్ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి.): ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో ఎస్సీ మాల కులానికి చెందిన మాలలు ఈదేశ రాజ్యాంగ నిర్మాత, కోట్లాది ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సర్పంచ్ ఎంపీపీ గ్రామ పెద్దలు సహకారంతో పంచాయతీ స్తలములో దివ్మె ఏర్పాటు చేసుకొనిచుండగా ఆ స్థలం పక్కనే ఉన్న బిసి కులానికి చెందిన బత్తుల లక్ష్మి, బత్తుల అమర్ మధిర వెంకటేశ్వర రెడ్డి ,రెండెద్దుల వెంకటేశ్వర్ రెడ్డి, అడ్డపడి మాలల విగ్రహాన్ని మాలపల్లి లో ఏర్పాటు చేసుకోవాలని ఆ విగ్రహం మా ఇళ్ళ దగ్గర ఉంటే అరిష్టమని మాలలను, ఈదేశా రాజ్యాంగ నిర్మాతను అవమానించి అవహేళన చేసిన వ్యక్తులు పై చర్యలు తీసుకోవాలని విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని గతంలో జిల్లా కలెక్టర్ వారికి అర్జీ పెట్టగా స్థల పరిశీలనకై పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు ,తాసిల్దారు కొంతమంది ప్రభుత్వ అధికారులతో చాగంటి వారి పాలెం వచ్చి పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు ఆయనప్పటికీ సమస్య పరిష్కారం కాక సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా దర్శి లో దళితులు అగ్రవర్ణాల అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని వారి అక్కను అతికిరాతకంగా కత్తులతో దాడి చేసి వివస్త్రను చేసి అది చాలక పెట్రోల్ పోసి తగలబెట్టే ప్రయత్నం చేస్తూ ఉంటే మరోపక్క చిత్తూరు జిల్లా లో దళితులు ఆలయ ప్రవేశం కావాలని ఆలయంలో కి వెళతారని వెళ్లకుండా తాళాలు వేసి అడ్డుకుంటున్నారని మరో సంబంధం లేని కేసులలో రాజమహేంద్రవరంలో ఒక ఎస్సై దళితుడైన వెంకటప్రసాద్ ను స్టేషన్ లో కొట్టి నానా ఇబ్బందులు పెడితే దప్పికతో మంచి నీళ్లు కావాలని అడిగిన ఆ యువకుడుకు మూత్రం పోస్తానని తీవ్ర ఇబ్బందులు గురి చేసిన రక్షకభటులు ఇలా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజన ముస్లిం మైనారిటీలపై కులం పేరిట మతం పేరిట నిరంతరం దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని ఇదే తరహాలో వారికి హక్కులు కల్పించిన అంబేద్కర్ గారి విగ్రహాలను కూడా అడ్డుకుంటున్నారని ఈ విషయంలో చాగంటి వారి పాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే అరిష్టమని నిసిగ్గుగా మాట్లాడుతున్న పై వ్యక్తులపై చర్యలు తీసుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని కోరారు .... స్పందనలో జాయింట్ కలెక్టర్ ని కలిసిన వారిలో జాస్త నాగమల్లేశ్వరరావు, రుద్రపాటి చెన్నకేశవులు, గుమ్మడి ఆనందరావు తదితరులు ఉన్నారు.

## వ్యర్థానికి కొత్త అర్థం ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్



జగ్గయ్యపేట ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధిస్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణం,ముక్త్యాల రోడ్డు పాలేటి ఒడ్డున డం పింగ్ యార్డ్ నందు 1.49కోట్ల రూపాయలతో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వవిప్, శాస నసభ్యులు సామినేని ఉదయభాను శంకుస్థాపన కా ర్యక్రమం చేశారుఈ నందర్భంగా ఆయన మాట్లాడు తూ పచ్చదనం,పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్. ఎ స్.టి.పి అనే కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషదాయ కమన్నారు మానవ వ్యర్థాలతో ఎరువు తయారు చే యడానికి ఈ ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుం దని అన్నారు.ఈ ఎరువు పంట పొలాలకు ఎంతో ఉ పయోగకరమని, అదేవిధంగా నీటిని మొక్కల పెంప కానికి,కూరగాయల సాగుకు ఉపయోగించుకోవచ్చు నని అన్నారు.ఈ ప్లాంటు ఏర్పాటు వల్ల ప్రాంత వాసు లకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని కొంతమంది కావాలనేదుష్ప్రచారాలుసృష్టిస్తున్నారనిఅన్నారు.అలాంటి వారి మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు.ఇదే ప్లాంటు బాపట్ల,మార్కాపురం నందు ఏర్పాటు చేయ దం జరిగిందని అవసరమైతే తామే ఒక బస్సు ఏర్పా టు చేస్తామని అక్కడికి వెళ్లి పరిశీలించుకోవచ్చునని తెలిపారు.విలియంపేట నందు ఉన్న ఉన్న స్మశాన వా టికకు గతంలో నేనే చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చే యడం జరిగిందని అన్నారు.ఇదే స్మశాన వాటికకు స్థ లాన్ని పెంచి మరింత అభివృద్ధి చేసి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయిస్తానని తెలియజేశారుఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వై స్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,హాఫిజున్నిసా ఫిరోజ్ ఖా న్,జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాస్,జి టెక్ డెవలపర్స్ సత్యనారాయణ,పట్టణ కౌన్సిలర్లు సాదుపాటి రాజు,పందుల రోశయ్య, దువ్వల రామ కృష్ణ,కాశీ కిషోర్,తన్నీరు నాగేంద్ర,కాటగాని నరసిం హారావు,కో అష్నన్ ఖాదర్ బాబు,స్థానిక నాయకులు ఉప్పేలి పెంటయ్య, చెరుకుమల్లి రాంబాబు,మారేపల్లి నాగేంద్రం, మల్లెల సాయి,కృపారావు, ఉప్పెలి ప్రసా దు,మంగళపల్లి ప్రకాష్ తదితర నాయకులు పాల్గొ న్నారు.

## స్పందన కార్యక్రమానికి పేదలకు అన్నదానం చేయటం సంతోషంగా ఉంది

### తిరు వీధుల శ్రీనివాసరావు, కొత్త సాంబశివరావు. ప్రవళిక సత్యం.



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి.): స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు అన్నదానం చేయటం ఎంతో సంతోషంగా ఉందని దాతలు తిరు వీధుల శ్రీనివాసరావు కొత్త సాంబశివరావు ప్రవళిక సత్యం అన్నారు. ప్రతి సోమవారం పల్నాడు జిల్లాలో జరిగే స్పందన కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆలోచనతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.. ఈ జిల్లాలో ఎక్కడ లేని విధంగా నరసరావుపేటలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన వారు అన్నపూర్ణ రైస్ మిల్ నకరికల్లు వాస్తవ్యులు తిరు విదుల శ్రీనివాసరావు వాణి , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ వైశ్య ప్రముఖులు విఎస్పి కొత్త సాంబశివరావు, ప్రవళిక సత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సోమవారం సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వీరు మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయటం వారికి సహాయం చేయడంలో ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## గన్నవరం సభని విజయవంతం చేయండి

### కార్యకర్తల కు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం కాకాని నగర్ నందు సోమవారం తెదేపా సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో ప్రకా శం జిల్లా యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్సన్ బాబు మరియు నియోజకవర్గ పరిశీలకులు శ్రీ కనపర్తి శ్రీనివాసరావులతో కలిసి మాజీ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్యసమావేశం నిర్వహించా రు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమన యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయ వాడ చేరుకున్న సమయంలో నందిగామ నియోజక వర్గం నుంచి కదం తొక్కి ఉవ్వెత్తున తరలి వెళ్లి లోకేష్ పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన నా తెలుగుదే శం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలి యజేశారునారా లోకేష్ పాదయాత్రలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల వాడిని వేడిని చూసి తాడేపల్లి ప్యాలె స్ పిల్లికి గుండె దడ మొదలైందన్నారుమంగళ వారం గన్నవరంలో జరుగనున్న భారీ బహిరంగ సభకు భా రీగా జన సందోహం నందిగామ నుంచి తరలి వెళ్లా ల న్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ అమ్మవారి గుడిని తిరిగి నిర్మించాలి: బి జెపి పట్టణ అధ్యక్షులు తొర్లికొండ సీతారామయ్య



నందిగామ ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో అనేక వార్డులలో ఉన్న సమస్యలను పరిష్క రించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థాని క ఆర్డిఓకి వినతి పత్రం అందజేశారు ఒకటవ వార్డుపా త బస్టాండ్ ఏరియా గన్నవరపు అప్పారావు వీధిలో కనీస వస తులు కూడా లేవని 1విద్యుత్ స్తంభాలు 2. ట్రాన్స్ఫార్మర్స్3. సీసీ రోడ్స్.4. వాటర్ లైన్స్ లేని కా రణంగా అక్కడున్నటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారని.వైసిపి ప్రభుత్వం నవనందిగామ నిర్మాణం చేశామని అంటున్నారుకానీప్రజలకుమాత్రం ఎక్కడా కూడా కనీస అవసరాలు కూడా తీరలేదనిఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉమా కాలనీ లో ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం కనీసం నోటీ సులు కూడా ఇవ్వకుండా కూల్చివేయడం దారుణమ ని. ఈ భూములు రామలింగేశ్వర స్వామి దేవస్థానాని కి చెందిన వి ఆనాడు పేద ప్రజలకు ఇళ్ల పట్టాల రూ పంలో ఇచ్చారు. ఆ స్థలాల్లో 21 మందిరాలు నిర్మిం చారు వాటికి ఏ పర్మిషన్ ఉ న్నది. అమ్మవారి గుడికి మాత్రం పరిమిషన్ లేదని చెప్పి కూల్చివేశారు మరలా వెంటనే ఆగుడిని తిరిగి నిర్మించాలని ఆర్డీవో కి మె మోరాండం రూపంలో అందజేశారు.

## కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఆగస్ట్ 21 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని అడవిరాములపాడు గ్రామంలో గడపగడ పకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 12 లక్షల రూపాయల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు శంకుస్థాపన పనులు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గడపగడపకు– మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సీఎం జగన్ మోహ న్ రెడ్డి ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఆ నిధుల నుంచి రూ.12 లక్షలతో గ్రామంలో పలు కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మునగచర్ల గ్రామంలోరూ .8 లక్షలు కేటాయించి సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రా రంభించామన్నారు.గ్రామాలను సైతం పట్టణాలకు దీ టుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో చేపడు తున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పా టించాలని కాంట్రాక్టర్లకు సూచించారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# బాలయ్య క్యారెక్టర్ పై క్రేజీ గాసిప్



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో బాలయ్య క్యారెక్టర్ కి ఓ వీక్ నెస్ ఉంటుందని.. అది మతిమరుపు అని.. సినిమాలో మెయిన్ స్క్రీన్ ప్లే మొత్తం ఈ వీక్ నెస్ మీదే నడుస్తోందని.. ఈ క్రమంలో వచ్చే యాక్షన్ అండ్ కామెడీ సీన్స్ మెయిన్ హైలైట్ గా నిలుస్తాయని తెలుస్తోంది. మరి ఈ సినిమాలో బాబీ బాలయ్య ఫ్యాన్స్ కోసం ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. అన్నట్టు ఈ సినిమా బాలయ్య టైపు ఫక్తు యాక్షన్ డ్రామా కాదు అని.. ఇదొక ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ తో సాగే ఎమోషనల్ డ్రామా అని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఇప్పుడు బాలయ్య క్యారెక్టర్ కి సంబంధించి కొత్త అప్ డేట్ వినిపిస్తోంది. మొత్తానికి బాలయ్య ఈ సారి కొత్తగా కనిపించబోతున్నారు. అన్నట్టు పాలిటిక్స్ నేపథ్యంలో కూడా ఓ ఫ్లాష్ బ్యాక్ ఉంటుందట. ఏది ఏమైనా ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో కూడా బాలయ్య డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు.

# బన్నీకి నో చెప్పిన కావ్యకళ్యాణ్ రామ్!



బన్నీ నాతో నటిస్తావా? అని కావ్యకళ్యాణ్ రామ్ ని అడిగితే ఏమందో తెలుసా? మరో ఆలోచన లేకుండా నో అనేసింది. నేను మీతో నటించడం ఏంటి? అని బిల్డప్ ఇచ్చింది. అవును అయితే ఇదంతా ఇప్పుడు జరిగింది కాదు. కొన్నేళ్ల క్రితం కావ్య చైల్డ్ ఆర్టిస్ట్ గా ఉన్న సమయంలో ఈ సన్నివేశం చోటు చేసుకుంది. కావ్య బాల నటిగా చాలా సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. పెద్దాయ్యాక హీరోయిన్ గా అవకాశాలు కోసం ప్రయత్నించినా ఆరంభంలో రానప్పటికీ ఇప్పుడిప్పుడే బిజీ అవుతుంది. అమ్మడి ప్రతిభని గుర్తించి అవకాశాలు ఇస్తున్నారు. బలగం సినిమాతో బాగా ఫేమస్ అయింది. ఈ నేపథ్యంలో కొత్త అవకాశాలు బాగానే వస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా పాల్గొంటుంది. మరి అమ్మడు నో ఎలా చెప్పిందో తెలుసా? ఆ వివరాల్లోకి వెళ్తే.. డైరెక్టర్ రాఘవేంద్రరావు గారు ఓ ఫంక్షన్ లో నన్ను చూసారుట. నా కళ్లు ఆయనకు బాగా నచ్చడంతో గంగోత్రిలో హీరోయిన్ చిన్నప్పటి పాత్రలో నటించమన్నారు. అప్పుడు నాకు ఏ విషయాలు పెద్దగా తెలియదు. సినిమా షూటింగ్ కి ప్లే గ్రౌండ్ కి వెళ్లినట్లు వెళ్లేదాన్ని. అలా మొదలైన ప్రయాణం చాలా సినిమాల్లో నటించగలిగాను. చిరంజీవి.. బాలకృష్ణ.. వెంకటేష్.. పవన్ కళ్యాణ్.. అల్లు అర్జున్ లాంటి బిగ్‌స్టార్స్‌తో నటించే అవకాశం లభించింది. పెద్దాయ్యాక నాతో హీరోయిన్ గా నటిస్తావా? అని గంగోత్రి సమయంలోనే బన్నీ అడిగారు. అప్పటికీ మీరంతా ముసలోళ్లు అయిపోతారు అన్నాను. నేను చేయనని చెప్పాను. నేను పెద్దయ్యాను. కానీ ఆయన మాత్రం ఇప్పటికీ అలాగే ఉన్నారని-నవ్వేసింది. ఈ భామ స్వస్థలం కొత్తగూడెం అట. కానీ పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. లా చదివింది. న్యాయవాదిగా స్థిరపడాలనుకుంది. కానీ కరోనా అమ్మడిలో మార్పులు తెచ్చింది. ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు మళ్లీ సినిమాల్లో ప్రయత్నిస్తే ఎలా ఉంటుదని ఓ ప్రయత్నం చేసి సక్సెస్ అయిందిట. అయితే కెరీర్ గురించి ముందుగానే రాఘవేంద్రరావు తో చర్చించిందిట. కొన్ని సినిమాలు చేసినా ప్రేక్షకులకు కలకాలం గుర్తుండిపోయే పాత్రలు చేయ్ అని సలహా ఇచ్చారుట.

# గుంటూరు కారం'లో సరికొత్త వేరియేషన్స్





సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమా ఇంటర్వెల్ లో మహేష్ పవర్ ఫుల్ లుక్ లో కనిపిస్తాడని.. అది ఫ్లాష్ బ్యాక్ కి లీడ్ అని తెలుస్తోంది. ప్రకాష్ రాజ్ పాత్ర పాయింట్ ఆఫ్ వ్యూలో వచ్చే ఈ ట్విస్ట్, గొప్ప థ్రిల్లింగ్ ఎలిమెంట్ గా నిలుస్తోందని.. పైగా ఈ ట్విస్ట్ ఎవ్వరూ ఊహించని విధంగా ఉంటుందని.. మహేష్ పాత్రలోని సరికొత్త వేరియేషన్స్ ను చూపిస్తోందని తెలుస్తోంది. మొత్తానికి ఈ ఇంటర్వెల్ సీక్వెల్ లో వచ్చే ఓ యాక్షన్ సీక్వెన్స్ కూడా హైలైట్ గా ఉంటుందట.కాగా గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తోంది. పైగా ఈ కథలో ఫ్యామిలీ సెంటిమెంట్ కూడా హైలైట్ గా ఉంటుందట. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %౭% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది.

# బాహుబలి బ్యాచ్‌తో రేణుదేశాయ్..అకీరా!



రాజమౌళి విజువల్ వండర్ బాహుబలి నార్వేలో స్పెషల్ స్క్రీనింగ్ జరిగిన సంగతి తెలిసిందే. నార్వేలోని స్టావెంజర్ ఒపేరా హౌస్‌లో జరిగిన స్క్రీనింగ్‌కు రాజమౌళి.. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు.. నిర్మాత శోభు యార్లగడ్డ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు రేణు దేశాయ్ ..తనయుడు అకీరానందన్ కూడా హాజరైన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రదర్శన అనంతరం రేణు దేశాయ్ సోషల్ మీడియాలో చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ స్పందించారు. ఓ భారతీయ సినిమా అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉంది. మా లాంటి ప్రేక్షకుల కోసం మీరు ఇచ్చిన ఈ సినిమా ఎక్స్‌పీరియన్స్ ను మాటల్లో చెప్పలేను. స్టావెంజర్ లో సినిమా చూసేందుకు నన్ను..అకీరానిన ఆహ్వానించినందుకు శోభు గారికి థాంక్స్. ప్రేక్షకులు షోలో భాగంగా కొన్ని నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారని అన్నారు. స్టావెంజర్ లో దిగిన కొన్ని ఫోటోల్ని ...వీడియోని ఆమె షేర్ చేసారు. బాహుబలి టీమ్ తో పాటు రేణు దేశాయ్ కూడా ఉండటం విశేషం అనే చెప్పాలి. టాలీవుడ్ లో చాలా మంది సెలబ్రిటీలున్నా ఎవర్నీ ఆ టీమ్ ఆహ్వానించలేదు. ప్రత్యేకంగా రేణుని ఆహ్వానించి స్టావెంజర్ ఎక్స్ పీరియన్స్ అందించారు. ఈ నేపథ్యంలో కొత్త సందేహాలు తెరపైకి వస్తున్నాయి. అకీరా నందన్ ని పరిచయం చేసే బాధ్యతలు ఏవైనా ఆర్కా మీడియా తీసుకుంటుం దా? అన్న డౌట్ రెయిజ్ అవుతుంది. పవన్ కళ్యాణ్ తో విడాకుల అనంతరం రేణు దేశాయ్ పిల్లలిద్దరితో పూణే లో స్థిర పడిన సంగతి తెలిసిందే. మరాఠీ పరిశ్రమలో కెరీర్ బిల్డ్ చేసుకుంటుందని భావించినా రేణు ఆ విధంగా బిజీ కాలేదు. పూణే వెళ్లినా మనసంతా హైదరాబాద్ లోన ఉంది. పవన్ తో విడాకులు అయినా ఆయన రాజకీయ జర్నీ విషయంలో అప్పుడప్పుడు భాగమవుతున్నారు. ఆయనకు సహకారం అందించాలని కోరుతున్నారు. ఆ రకంగా మీడియా అటెన్షన్ డ్రా చేస్తున్నారు. ఆమె చేసిన కామెంట్లు నెట్టింట ఎప్పటికప్పుడు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే.

# చరణ్ సినిమాలో తమిళ హీరో ?



దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా "గేమ్ చేంజర్" సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం తర్వాత రామ్ చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో ఓ భారీ చిత్రం చేయబోతున్నాడు. ప్రస్తుతానికి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం షూటింగ్ జనవరిలో ప్రారంభం కానుందని టాక్ నడుస్తోంది. పైగా ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో విజయ్ సేతుపతి నటిస్తాడని అంటున్నారు. ఇంతకీ, విజయ్ సేతుపతి పాత్ర విలన్ పాత్రనా ?, లేక సపోర్టింగ్ పాత్రనా అనేది చూడాలి. ఇప్పటికే బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన 'ఉప్పెన' చిత్రంలో నటించిన విజయ్ సేతుపతి, మళ్లీ చరణ్ సినిమాలో కూడా నటిస్తున్నాడు అన్నమాట. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ తో నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు. చరణ్ నుంచి ఓ రంగస్థలం తరహా ఓ నేచురల్ అండ్ రస్టిక్ డ్రామా రాబోతుందని అంటున్నారు.


## మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.


పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


# వరుణ్ తేజ్ టార్గెట్ చేసి తప్పు చేసాడు!



సక్సెస్ కన్నా! ఫెయిల్యూర్ ఎన్నో విషయాలు తెలిసేలా.. తెలుసుకునేలా చేస్తుంది. పనిలో మరింత శక్తి వంతంగా తయారవ్వడానికి ఫెయిల్యూర్ దోహద పడుతుంది. ఫెయిలైన వాడే మళ్లీ అలాంటి తప్పిదాలు చేయకుండా జాగ్రత్త పడతారు. ఫెయిల్యూర్స్ నుంచే ఎక్కువ పాఠాలు నేర్చుకోవడానికి స్కోప్ ఉంటుంది. తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ వ్యాఖ్యల్ని సమర్ధించారు. తాను కెరీర్ లో ఫెయిలైన విధానాన్ని..వాటి నుంచి ఆయన నేర్చుకున్న పనితీరును విశదీకరించాడు. తాజాగా ఆయన హీరోగా నటించిన గని చిత్రం పరాజయం గురించి స్పందించారు. గని నాకు ఫస్ట్ ఫ్లాప్ కాదు. దానికి ముందు కొన్ని ఫ్లాప్ చిత్రాలున్నాయి. సక్సెస్ కంటే ఫెయిల్యూర్స్ తోనే ఎక్కువ విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. మిస్టర్ సినిమా ఫ్లాప్ అయ్యాక తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకున్నా. ఆ తర్వాత అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా ఫిదా, తొలి ప్రేమ సినిమాల విషయంలో జాగ్రత్తపడ్డా. గని ఫ్లాప్ ఎలా అయిందంటే? ప్రతీ సినిమాకి టార్గెట్ ఆడియన్స్ ఉంటారు. కానీ ఈ సినిమాతో అందరికీ చేరువ అవ్వాలనుకున్నాం. అలా ప్రతీ అంశాన్ని కథలో భాగం చేసాం. అదే మేము చేసిన పెద్ద తప్పు. సరైన స్పోర్ట్స్ నేపథ్యం గల సినిమా తీయాలనుకున్నాం. కానీ దాన్ని తెరకెక్కించడంలో తప్పులు జరిగాయి. రిలీజ్ కి ముందే నాకు సీన్ అర్ధమైంది. కానీ ఎక్కడో చిన్న నమ్మకం ఉండేది. కానీ సక్సెస్ అవ్వలేదు అని అన్నాడు. గని సినిమాలో వరుణ్ తేజ్ బాక్సర్ పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ పాత్ర కోసం ప్రత్యేకంగా విదేశాల్లో సన్నదం అయ్యాడు. బాక్సింగ్ ట్రైనింగ్ అక్కడే తీసుకున్నాడు. బాడీలో చాలా రకాల మార్పులు చేసాడు.

లుక్ పరంగా చాలా కష్టపడ్డాడు. సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నాడు. ఈ చిత్రాన్ని కిరణ్ కొర్ర పాటి తెరకెక్కించాడు. ఇదే సినిమాతో అల్లు బాబి నిర్మాతగా పరిచయం అయ్యారు. సుధ ముద్దతో కలిసి ఈ చిత్రాన్ని 30 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. కానీ బాక్సాఫీస్ వద్ద 6 కోట్లే తెచ్చింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.